మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట

వార్త

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**పాపన్నపేట, జనవరి 26, ప్రభాతవార్త:**
రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని బాచారంలో బుధవారం రాత్రికి చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్‌కుమార్ కథనం ప్రకారం... గ్రామానికి చెందిన కర్రెల అంజయ్య (24) బుధవారం సాయంత్రం బంధువు సుధాకర్‌తో కలిసి చిత్రియాల చౌరస్తాకు వెళ్లి పని ముగించుకుని తిరిగి ఇంటికి వస్తూ కల్లు (మద్యం) సేవించి పయనమయ్యారు. చత్రియాల తండా వద్దకు రాగానే వాహనం అదుపు తప్పి బోల్తా పడింది. ప్రమాదంలో అంజయ్య తలకు బలమైన గాయం కావడం, సుధాకర్‌కు స్వల్ప గాయాలయ్యాయన్నారు. మద్యం మత్తులో ఉన్న ఇద్దరు వాహనాన్ని స్టార్ చేయలేక పోవడంతో గాయాలతోనే క్షతగాత్రులు నడుచుకుంటూ ఎవరి ఇండ్లకు వారు చేరుకున్నారన్నారు. అంజయ్య తన ఇంటి తలుపుల వద్ద పడిపోయి మృతి చెందాడన్నారు. మృతుడి తండ్రి ఆశయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

## జిల్లా ఉత్తమ ఎంపిడిఓగా శాజిలోద్దిన్

### సన్మానించిన జిల్లా కలెక్టర్ శరత్

**మనూర్, జనవరి 26, ప్రభాతవార్త:** జిల్లా ఉత్తమ ఎంపిడిఓగా మనూర్ మండల ఎంపిడిఓ శాజిలోద్దిన్‌ను జిల్లా కలెక్టర్ ఎంపిక చేసి ఘనంగా సన్మానించారు. గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో ఎంపిడిఓ శాజిలోద్దిన్‌ను కలెక్టర్ డాక్టర్ ఏ శరత్ సన్మానించి ప్రశంసాపత్రాన్ని అందచేశారు. కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్ మంజుశ్రీ జైపాల్‌రెడ్డి, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, రాజర్షిషా తదితరులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వ పథకాలను ప్రజల చెంతకు చేరేలా, గ్రామాల్లో హరితహారం కార్యక్రమం విజయవంతం అయ్యేలా చొరవ చూపిన షాజిలోద్దిన్‌కు ఉత్తమ ఎంపిడిఓగా ఎంపిక చేసినట్లు అధికార వర్గాలు పేర్కొన్నాయి. మండల కేంద్రమైన చౌటకూరులో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గ్రామ పంచాయితీ కార్మికులకు, మీ-సేవా బాధ్యులకు గాండ్ల శ్రీనివాస్ సన్మానించారు. 6మంది పంచాయితీ కార్మికులకు, మీ-సేవా బాధ్యులు తహసీల్దార్ కిష్టయ్య చేతుల మీదుగా సత్కరింపచేశారు.

# ఘనంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కలెక్టరేట్‌లో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న కలెక్టర్ ప్రశాంత్‌జీవన్‌పాటిల్

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లాలో 74 వ గణతంత్ర వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. వీధి వీధినా త్రివర్ణ పతాకాలు రెపరెపలాడాయి. ప్రభుత్వ, ప్రైవేటు, కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలలు, యుజవన, కార్మిక, కుల సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ఎదుట జాతీయ జెండాలు ఆవిష్కరించారు.

జిల్లా కలెక్టరేట్‌లో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ జాతీయ జెండాను అవిష్కరించారు. అంతకు ముందు సీపీ శ్వేతతో కలిసి కలెక్టర్ పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు ముజామిల్‌ఖాన్, శ్రీనివాస్‌రెడ్డి, అసిస్టెంట్ కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, అడిషనల్ డీసీసీ అడ్మిన్ మహేందర్, కలెక్టరేట్ ఎవో రెహమాన్, కలెక్టరేట్ సిబ్బంది, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు. సీపీ కార్యాలయంలో సీపీ శ్వేత జాతీయ జెండాను అవిష్క రించారు. ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ చల్లా దేవరెడ్డి, టూ టౌన్ పోలీసు స్టేషన్‌లో సీఐ రవికుమార్, రూరల్ సీఐ కార్యాలయంలో సీఐ జానకీరాంరెడ్డి తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. అలాగే మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి ఓఎస్‌డి బాల్‌రాజు జాతీయ జెండాను అవిష్కరించారు. అలాగే మున్సిపల్ చైర్మన్ కడవేర్గు మంజుల రాజనర్సు పట్టణంలోని లాల్‌కమాన్‌తో పాటు మున్సిపల్ కార్యాలయంలో జాతీయ జెండాలను అవిష్కరించారు. మున్సిపల్ కమిషనర్ రవీందర్‌రెడ్డి, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

### మార్కెట్ యార్డులో..

జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డులో మార్కెట్ కమిటీ చైర్మన్ మచ్చ విజితవేణుగోపాల్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. వైస్ చైర్మన్ గంప రాంచంద్రరావు, డైరెక్టర్లు దరిపల్లి శ్రీను. సత్తిరెడ్డి, అంజనేయులు, కనకయ్య, రాజేందర్, బాల్‌రాజు, సంతు, మోయిజ్, హేమంత్, కార్యదర్శి యాదగిరి, సూపర్‌వైజర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



మార్కెట్ యార్డులో జాతీయ జెండాకు గౌరవ వందనం చేస్తున్న చైర్మన్ విజితవేణుగోపాల్‌రెడ్డి

## జాతీయ జెండాలను ఆవిష్కరించిన కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు



జాతీయ జెండాను ఆవిష్కరించి సెల్యూట్ చేస్తున్న అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్

### కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కారా ్యలయంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. డీసీసీ అధ్యక్షులు తూంకుట నర్సారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. పార్టీ నాయకులు శ్రీని వాస్‌గౌడ్, బొమ్మల యాదగిరి, ఎం.డి.ఇమామ్(అత్తు), లక్ష్మీ, డాక్టర్ లక్కరసు సూర్యచంద్రవర్మ, రాంచంద్రం, కలిమొద్దీన్, స్వప్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

### బిజెపి కార్యాలయంలో..

జిల్లా కేంద్రంలోని బిజెపి కార్యాలయంలో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు శ్రీనివాస్‌యాదవ్, నరేష్, జనార్ధన్, ఉపేందర్‌రావు, గోనె మార్కండేయులు, వెంకటేశం, నయుముద్దీన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### మెదక్ అర్బన్‌లో..

**మెదక్ అర్బన్, జనవరి26 ప్రభాతవార్త:**
74వ భారత గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో జరిగిన వేడుకల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన అనంతరం పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ మాట్లాడుతూ అంధత్వ రహిత తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ఈ నెల 19వ తేదీ నుండి రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మన ఊరు-మన బడి కార్యక్రమం క్రింద మొదటి దశలో ఎంపిక చేసిన 313 పాఠశాలల్లో మౌలిక సదుపాయల కల్పన, అదనపు గదుల నిర్మాణం, కిచెన్ షెడ్లు తదితర వాటి నిర్మాణానికి 65 కోట్ల అంచనా రూపొందించగా ఇప్పటి వరకు 258 పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయన్నారు. జిల్లాలో ప్రయోగాత్మకంగా 11 అంగన్వాడీ కేంద్రాలను మోడల్ అంగన్వాడీ కేంద్రాలుగా తీర్చ దిద్దనున్నామని, క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లాలో 5 కోట్ల 50 లక్షలతో ఇందిరా గాంధీ అవుట్ డోర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేశామన్నారు. శాంతి భద్రతలను కాపాడటంలో, నేరాలు అరికట్టడంలో, రహదారులపై ప్రమాదాల నివారణలో అహర్నిశలు కృషి చేస్తున్న పోలీసు యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందిస్తూ, జిల్లాను అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుటలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. అనంతరం ఐదురుగు స్వాతంత్ర్య సమరయోధులను ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, అదనపు కలెక్టర్ రమేష్‌లతో కలిసి సన్మానించారు. కులాంతర వివాహాలు చేసుకున్న నాలుగు జంటలకు రెండన్నర లక్షల రూపాయల చొప్పున ఫిక్స్‌డ్ డిపాజిట్ బాండ్లను అందజేశారు. మెప్మా క్రింద స్వయం సహాయక సంఘాలకు 11 కోట్ల 92 లక్షల నిధుల చెక్కును అందజేశారు. జాతీయ క్రీడల్లో పాల్గొన్న నలుగురు క్రీడాకారులతో పాటు నృత్య ప్రదర్శనలు చేసిన విద్యార్థులకు మెమొంటోలు అంద జేశారు. ఆ తరువాత ఎస్సీ అభివృద్ధి శాఖ, మెప్మా, జిల్లా మహిళా సంక్షేమ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ బాలస్వామి, మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు చంద్రాగౌడ్, జిల్లా అధికారులు, ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

### జిల్లా పోలీసు కార్యాలయంలో...

జిల్లా ఎస్పీ రోహిణి ప్రియదర్శిని ఆదేశాల మేరకు గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ జెండా ఆవిష్కరించి జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ అతిపెద్ద భారత రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి దిశానిర్ధేశం చేశారన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ఎస్పీ రోహిణి ప్రియదర్శిని, జిల్లా అదనపు ఎస్పీ బాలస్వామిల చేతుల మీదుగా ప్రశం సా పంత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ డీఎస్పీ సైదులు, ఏఆర్ డిఎస్పీ శ్రీనివాస్, ఆర్ఐ అచ్యు తరావు, ఎస్‌బీ సీఐ నవీన్‌బాబు, డీసీఆర్‌బీ సీఐ దిలీప్‌కు మార్, సీఐ శ్రీధర్, సీసీఎస్ సీఐ గోపినాథ్, ఐటీ కోర్ ఎస్ః రాజుగౌడ్, డీపీవో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### సంగారెడ్డి టౌన్‌లో..

**సంగారెడ్డి టౌన్, జనవరి 26, ప్రభాతవార్త:** 74వ గణతంత్రి దినోత్సవాన్ని బుధవారం జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో ఘనంగా జరుపుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు ఎస్పీ టి ఉషా విశ్వనాథ్ జాతీయ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిఎస్‌పి రవీంద్రరెడ్డి, ఎఆర్ డిఎస్‌పి యన్ జనార్ధన్, పోలీసు అధికారులు మహేశ్‌గౌడ్, లాలూ నాయక్, జలెందర్‌రెడ్డి, కృష్ణ, డానియల్, రామరావు, అశోక్, వెంకటేశం, నాగరాజు, దుర్గారెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా జిల్లా ఆయుధాగారంలో జిల్లా యన్ జనార్ధన్ జాతీయ జండాను ఆవిష్కరించారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జాతీయ జెండాను అవిష్కరిస్తున్న డిసిసి అధ్యక్షులు నర్సారెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న సంగారెడ్డి శాసనసభ్యులు జగ్గారెడ్డి

### ఎంఆర్ఎఫ్ కార్మికుల హక్కుల సాధన

## కేపిఎస్‌తోనే సాధ్యం

### సంగారెడ్డి శాసనసభ్యులు జగ్గారెడ్డి

**సదాశివపేట, జనవరి 26, ప్రభాతవార్త:**
ఎంఆర్ఎఫ్ కర్మాగార కార్మికుల న్యాయమైన హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసి మెనేజ్మెంట్ మెడలు వంచి సాధించేది కేపిఎస్ యూనియన్‌కే దక్కుతేందని కేపిఎస్ యూనియన్ అధ్యక్షులు కొత్తగొల్ల చంద్రశేఖర్ కార్మికులంతా సపోర్టు చేయాలని సంగారెడ్డి శాసనసభ్యులు జగ్గారెడ్డి అన్నారు. గురువారం సదాశివపేటలోని దుర్గ ఫంక్షన్ హాలోలో కేపిఎస్ యూనియన్ అధ్యక్షులు చంద్రశేఖర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన టిడిపి తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు ప్రొపెసర్ తిరునగర్ జ్యోత్న మాట్లాడుతూ ఎంఆర్ఎఫ్ కర్మాగార కార్మికులను మోసం చేస్తే చంద్రశేఖర్ సహించే నాయకుడు కాదని కార్మికులకు న్యాయం జరిగే వరకు యాజమాన్యంపై వత్తిడి తెచ్చి పోరాటాలు చేసి కార్మికులకు న్యాయం చేసే వరకు అయన పని చేస్తారన్నారు. కార్మికులను పట్టించుకొని యూనియన్లను ఎన్నుకుంటే కార్మికుల హక్కులు కాపాడుకోలేమన్నారు. కార్మికులకు సరైన అగ్రిమెంట్ చేసి న్యాయం చేయాలంటే వచ్చే కార్మిక యూనియర్ ఎన్నికల్లో కేపిఎస్‌ను గెలిపించాలన్నారు. జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు నిర్మలారెడ్డి మాట్లాడుతూ కార్మికుల పక్షాన చంద్రశేఖర్ పోరాటం చేస్తున్నారని ఎంఆర్ఎఫ్ కర్మాగారంలో ఆయనను కార్మికులు పెద్ద ఎత్తున గెలుపించుకోవాల్సి న అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో గాయకుడు కిషోర్, టివిటి ప్లాంట్ చెన్నై జనరల్ సెక్రటరి ప్రభాకరన్, రెలారెలా గంగా, కెపిఎస్ నాయకులు మల్లేశం, జనార్ధన్, విష్ణువర్ధన్‌రెడ్డి, నారాయణ, శ్రీనివాస్, కృష్ణ, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జెండాలను ఆవిష్కరించిన మున్సిపల్ చైర్మన్

**అమీన్‌పూర్, జనవరి 26, ప్రభాతవార్త:**
74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హై స్కూల్, సుప్రజా హార్మోని కాలనీ, అయ్యప్ప హోమ్స్, ఇక్రిసెట్ కాలనీ, టిపిఆర్ కాలనీ, బృందావన్ కాలనీ, కెఎస్ఆర్ కాలనీలలో నిర్వహించిన జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తితో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కమీషనర్ సుజాత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఅప్షన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# అమరుల స్మారకస్థూపానికి రియల్టర్ల ఎసరు?

### పేదలకు భూముల్లో రియల్టర్ల కోట్ల వ్యాపారం

### అమరుల స్థూపం స్థలంలో రూ.25కోట్ల లావాదేవీలు



హుస్నాబాద్ పట్టణంలోని అమరవీరుల స్మారకస్థూపం ధ్వంసమైన దృశ్యం

**హుస్నాబాద్, జనవరి26, ప్రభాతవార్త :**
పేద ప్రజలు పోరాటాల ద్వారా సాధించుకున్న భూములు ఇపుడు కోట్లకు పడగలెత్తిన రియల్టర్ల పరమవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఇంతకాలం పోరాటాల పురిటిగడ్డ సాక్షిగా తాము దిక్కించుకున్న భూములకు సాక్షిభూతంగా నిలచిన హుస్నాబాద్ అమరులవీరుల స్థూపం సైతం రియల్టర్లు ఎసరు పెట్టినట్లుగా సమాచారం. సామాన్యులకు అండగా నిలుస్తూ ఎంతో ధీమాగా నిలిచిన ఈ స్థూపం రయల్టర్ల పరం కావడంతో అక్కడ వారు బ్లేడ్‌ట్రాక్టర్‌ను వినియోగించి చదును చేసే కార్యక్రమంతో పాటు అక్కడి స్థూపం శిథిలాలను కూడా ఏరి వేసే పనులను ముమ్మరంగా సాగిస్తున్నారు. హుస్నాబాద్ పట్టణంలో 1990నాటి కాలంలో అప్పటి పీపుల్స్‌వార్ ఇప్పటి సిపిఐ మావోయిస్టు పార్టీ అమరవీరుల స్మారకస్థూపాన్ని నిర్మించి ఇక్కడి ప్రజలకు అంకితం చేసింది. మైదాన ప్రాంతమైన హుస్నాబాద్‌లో ఉవ్వెత్తున్న ఉద్యమం కొనసాగుతున్న క్రమంలో పోలీసులు గ్రీన్‌టైగర్స్, క్రాంతిసేన పేరిట అమరవీరుల స్థూపాన్ని పేల్చివేసారు. అనంతరం కొద్దికాలానికి ఉద్యమం ఊసు లేకుండా దళాలను ఎత్తివేయడంతో రియల్టర్లకు రెక్కలొచ్చాయి. ఈ క్రమంలోనే హుస్నాబాద్ అమరవీరుల స్థూపం స్థలంపై వారి కన్నుపడింది. పట్టణానికి చెందిన రియల్టరు ఒకరు హైదరాబాద్‌లో రయల్టర్ వ్యాపారంతో పాటు బిల్డర్ కూడా ఇతనితో పాటు పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారితోడై ఈ స్థూపం స్థలాన్ని 25కోట్లకు కొనుగోలు చేసినట్లు వినికిడి. రియల్‌మాఫియాకు స్థలానికి చెందిన స్వర్గీ య డిఎస్పి రామచంద్రారెడ్డి బంధువైన పట్టణంలోని ఒక కళాశాల యాజమాని మధ్యదళారీగా వ్యవహరించి స్థలాన్ని అప్పగించేలా చేశారని సమాచారం. ఈ నేపథ్యంలో పేదలకు చెందిన ఈ స్థూపం స్థలంలో చదును చేసేందుకు రియల్‌కింగ్‌లు బ్లేడ్‌ట్రాక్టర్‌తో ప్రత్యక్షమై చదును చేయించారు. ఈ విషయంపై బుద్దిజీవులు, ప్రజాస్వామికవాదులు మాట్లాడుతూ పేదలకు చెందాల్సిన భూములను కోట్లకు పడగలెత్తిన వ్యాపారులు కుమ్మక్కై దోచుకుతినడం వెనక అసలు కారణమేంటని వాదిస్తూ ఎప్పటికైనా ఈ భూములు పేదలకు దక్కేలా చేసేందుకు తాము నిలబడతామని అంటున్నారు. ఇక విషయంలోకి వస్తే పట్టణంలోని స్థూపం ప్రాంతంలోని భూములు అపుడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని హైదరాబాద్ రాజధానిలో నివాసముంటున్న డిఎస్‌పి రామచంద్రరెడ్డిని పీపుల్స్‌వార్ భూమి విషయంలో డిమాండ్ మేరకు 4 ఎకరాల స్థలాన్ని ఇచ్చేందుకు ఒప్పుకోవడం జరిగింది. అనంతరం జరిగిన పరిణామాల నేపథ్యంలో స్థూపంను డైనమేట్లతో పేల్చి విధ్వంసం చేయగా అప్పటినుండి అలాగే ఉంది. ఈ దశలో మైదానప్రాంతాల్లో పీపుల్స్‌వార్ దళాలు కనుమరుగు కావడంతో ఊపిరిపీల్చుకున్న భూస్వాములు ప్రస్తుతం భూముల విక్రయాలకు శ్రీకారం చుట్టారు. అయితే ఇపుడున్న పరిస్థితిలో దండ కారణ్యంలో రిక్రూట్‌మెంట్‌లు శిక్షణలు జరుగుతున్నాయని వస్తున్న వాదనల నేపథ్యంలో హుస్నాబాద్ అమరవీరుల స్థూపం స్థలం విక్రయానికి గురై రియల్‌మాఫియా చేతికి చిక్కడం చర్చనీయాంశమైంది. రియల్‌మాఫియాలో కొనుగోలు చేసిన సామాన్యప్రజలు భవిష్యత్తులో ఏమైనా ఇబ్బందులకు గురికావాలసి వస్తుందోనని ఓ వైపు భీతిల్లుతూనే కొనుగోలు చేయాలా వద్దా అనే మీమాంసలో కొట్టుమిట్లాడుతున్నారు.

### పేదలకు దక్కిన భూమి నేపథ్యం

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం, వెట్టిచాకిరీ నుండి కొంత మేరకు ప్రజలను విముక్తి చేసింది. తెలంగాణ రైతాంగ సాయుధపోరాటం చైతన్యాన్ని అందుకున్న ప్రజలు తిరిగి పోరాడే శక్తులుగా మారి పోరాటాలను నిర్మించారు. ఈ క్రమంలోనే 1977 ప్రాంతంలో జగిత్యాల రైతాంగ పోరాటం వెట్టిచాకిరి నుండి ప్రజలను పూర్తిగా విముక్తి చేయడానికి సాగిన పోరాటంలో అప్పటి పీపుల్స్‌వార్ ఇప్పటి సిపిఐ ఎంఎల్ మావోయిస్టు పార్టీ వివిధ రూపాల్లో వివిధ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలను నిర్మించారు. ఈ నేపథ్యంలో 1977నుండి 1990మధ్య కాలంలో అప్పటి ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో ప్రభుత్వ పోలీసుల నిర్బంధకాండకు బలై అసువులు బాసిన వారి త్యాగాలకు చిహ్నంగా అపుడు తెలంగాణలో పీపుల్స్‌వార్‌పై నిషేధం ఎత్తివేయడంతో హుస్నాబాద్ పట్టణంలోని ఆసియాఖండలోనే అతిపెద్దదైన రెండవ స్మారక స్థూపంగా 88అడుగుల ఎత్తున స్థూపాన్ని నిర్మించి 1990 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి హయాంలో ప్రారంభించుకుంది. అసలైన ఎర్రజెండా కింద పేదా బీదా బిక్కి అందరూ భూస్వాములకు వ్యతిరేకంగా పో రాటాలు చేసి 'దున్నేవానికేభూమి' అనే కార్యాచరణతో ఊ రూర కదిలి ఎర్రజెండాల సాక్షిగా కరడుగట్టిన భూస్వాముల భూములను స్వాధీనం చేసుకున్నారు. అపుడు ఒక అది సమ స్యల సాధనకు ప్రజల చైతన్యానికి నెలవుగా పేరొందింది. ఈ క్రమంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన భూస్వామి అపు డు ప్రస్తుతం పోలీస్‌శాఖలో డిఎస్‌పిగా విధులు నిర్వర్తిస్తున్న ముత్తినేని రామచంద్రారెడ్డిని కలిసి హుస్నాబాద్ ప్రాంతం లోని పేదబలహీన వర్గాలకు చెందిన వారి కోసం అతని భూ మి నుండి సర్వేనెంబర్ 1189లో భూమిని పీపుల్స్‌వార్ తీసుకుని అపుడు రిజిస్ట్రేషన్ చేయించుకునేందుకు ప్రయత్నిం చిన పీపుల్స్‌వార్ హుస్నాబాద్ సాయుధదళం తమ పరిధి లోని సానుభూతిపరులను, మిలిటెంట్లు పేరిట చేయించాలని ప్రయత్నించినా భవిష్యత్తులో ప్రభుత్వ నిర్బంధకాండకు తమ కుటుంబాలు నాశమవుతాయని జంకిన మేరకు దాదాపు 4ఎకరాల స్థలంను పీపుల్స్‌వార్ పార్టీకి అప్పగించేందుకు రామచంద్రారెడ్డి అంగీకరించి ముందస్తుగా రెండు ఎకరాల స్థలాన్ని పీపుల్స్‌వార్ పేరిట స్థలం ఇస్తున్నట్లుగా సాదాబైనామా రాసి ఇవ్వడం జరిగింది. ఇందుకు సంబంధించి అపుడు హుస్నాబాద్ తహసీల్ కార్యాలయంలో సైతం దస్తావేజులను అందించినట్లు తెలిసింది. డిఎస్‌పి రామచంద్రారెడ్డికి ఉన్న ఈ ఆరు ఎకరాల స్థలంలో 1189 సర్వేనెంబర్‌నే కాకుండా ఇంకా ఇతర సర్వేనెంబర్లు సైతం ఉన్నాయి. ఈ స్థలం అప్పటి పీపుల్స్‌వార్ పార్టీ పేదల కోసం తీసుకుంది కాబట్టి ఇట్టి స్థలం పేదలకు దక్కాలని కాంక్షతో ఇంత కాలం వేచిచూస్తున్న బడుగువర్గాల ప్రజానీకం ప్రస్తుతం మారుతున్న తరుణంలో డిఎస్పి రామచంద్రారెడ్డి వారసులు రాజేశ్వరరెడ్డితో పట్టణానికి చెందిన కొందరు రియల్టర్లు, మధ్యదళారులు కలిసి దాదాపు 25కోట్ల రూపాయలకు బేరం కుదుర్చుకుని ప్లాట్లుచేసి విక్రయించేందుకు సన్నద్ధమవుతున్నట్లు సమా చారం. తెలంగాణ రాజధానిలో బడాబిల్డర్‌గా మారిన పట్టణా నికి చెందిన ఓ రియల్‌కింగ్‌తో పాటు పట్టణానికి చెందిన ఓ ప్రముఖ వ్యాపారితో కలిసి హుస్నాబాద్ పట్టణంలో ఒక కళాశాల నిర్వహిస్తున్న డిఎస్‌పి కుటుంబీకులు అయిన ఒకరు ఇందుకు మధ్యవర్థిత్వం వహించి ఈ ల్యాండ్‌డీల్‌ను కుదుర్చుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే స్థూపం స్థలంలో మొత్తం చదును చేస్తూ స్థూపం శిథిలాలను సైతం నామరూపాల్లేకుండా చేసేందుకు బ్లేడ్ ట్రాక్టర్‌ను వినియోగించి సర్వసన్నద్ధమైనట్లు వినికిడి. ఈ దశలో పేదలకు దక్కాల్సిన భూములను తిరిగి హస్తగతం చేసుకుని తెగనమ్ముకుంటే రానున్న కాలంలో విప్లవోద్యమం ఇక రాదని ధైర్యంతో ఊరుకుంటే తిరిగి పోరాటాలు షురూ అయ్యే పరిస్థితిలో ఇక్కడ భూములు కొనుగోలు చేసిన అమాయక ప్రజలు ఎలాంటి సమాధానం చెబుతారని ప్రశ్నించుకుంటూ మానసికంగా శారీరకంగా నష్టపోవాల్సివస్తుందని భీతిల్లుతున్నారు. ఇదిలా ఉండగా తెలంగాణ సాధన పోరోట క్రమంలో మావోయిస్టు పార్టీ అజెండానే మా అజెండా అని చెప్పుకు తిరిగిన అప్పటి టిఆర్ఎస్ పార్టీ ప్రస్తుత ం తెలంగాణ రాష్ట్రంలో అధికారంలో ఉండి కూడా పేదల భూములకు సంబంధించి నోరుమెదపకపోవడంపై పేదజనం భగ్గుమంటున్నారు. ఇదే విధంగాఆ సహచర ఉమ్మడి కమ్యూనిస్టు పార్టీలు, అలాగే బహుజనపార్టీలు సైతం కిమ్మనకుండా ముఖం చాటేయడంపై కూడా భగ్గుమంటున్నారు. చారిత్రకకట్టడంలా పేరొందిన హుస్నాబాద్ అమరువీరుల స్థూపంనే కాకుండా పర్యావరణం దెబ్బతినకుండా అనాడు పీపుల్‌వార్ పోరు చేసిన విధంగా జల్‌జమీన్‌జంగిల్‌ను కాపాడుకునే విధంగా కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని ప్రజలు వ్యాఖ్యానిస్తున్నారు. ఇదే క్రమంలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి దేశరాజధాని ఢిల్లీలో హుస్నాబాద్ మున్సిపాలిటీకి అవార్డు రావడంతో స్వచ్ఛసర్వేక్షణ్ అవార్డులోని బ్యాక్‌గ్రవుండ్‌లో హుస్నాబాద్ పట్టణంలోని అమరులస్థూపాన్ని చూపిస్తూ ఉండటం గమనార్హాం. ఈ మూలాలను కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని పలువురు మేధావులు కార్మిక కర్షక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. హుస్నాబాద్ లమరుల స్థూపానికి కేటాయించిన భూమిని యథాతథంగా ఉంచాలని ఈ ప్రాంతంలో విచ్చలవిడిగా చెలరేగిపోతున్న భూమాఫియాను అరికట్టాలని బుద్దిజీవులు, ప్రజాస్వామికవాదులు డిమాండ్ చేస్తున్నాయి.



రియల్టర్లు కొనుగోలు చేసిన స్థూపం స్థలాన్ని చదును చేయిస్తున్న దృశ్యం



హుస్నాబాద్ పట్టణంలో ప్రజల్లో చైతన్యం రగిలించిన అమరుల స్థూపం


పెద్దశంకరంపేటలో జెండాకు సెల్యూట్ చేస్తున్న ఎమ్మెల్యే


మెదక్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


మెదక్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న కంఠారెడ్డి తిరుపతిరెడ్డి


కౌడిపల్లిలో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న దృశ్యం


శివ్వంపేటలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్


ఏడుపాయల్లో పతాకావిష్కరణ చేస్తున్న బాలాగౌడ్


నర్సాపూర్‌లోని జెండాను ఆవిష్కరిస్తున్న మదన్‌రెడ్డి


ర్సాపూర్ మున్సిపాలిటీ కార్యాలయం వద్ద...


మెదక్‌లో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో


కొల్చారం తహశీల్దార్ కార్యాలయం వద్ద

# వాడవాడలా రెపెరెపలాడిన మువ్వన్నెల జెండా

**పెద్దశంకరంపేట, జనవరి26 ప్రభాతవార్త:** మండలంలో గురువారం గణతంత్రదినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధాన కూడళ్ల వద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. పెద్దశంకరంపేట బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మురళీపంతులు జాతీయ జెండాను ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ చరణ్‌సింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో రఫీకున్నీసా, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ సత్యనారాయణ, ప్రభుత్వ ఆసుపత్రివద్ద డాక్టర్ విజయ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్ఐ బాలరాజు తదితరులు జాతీయ జెండాను ఎగురవేశారు.

**మెదక్ పట్టణంలో...**

**మెదక్ మున్సిపాలిటీ, జనవరి 26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా గురువారం మెదక్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బీఆర్ఎస్ పట్టణ పార్టీ అధ్యక్షులు గంగాధర్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ చంద్రపాల్, పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్ మాట్లాడుతూ ఎందరో త్యాగమూర్తుల కృషి ఫలితంగా బ్రిటీష్ వారి పాలన నుండి భారతదేశానికి విముక్తి లభించిందని, ఆ మహానుభావులను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్‌గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, జయరాజ్, ఆర్కె.శ్రీనివాస్, సమీయొద్దీన్, కొఆప్షన్ సభ్యులు సయ్యద్ ఉమర్ మొహియొద్దీన్, నాయకులు రాగి అశోక్, కృష్ణాగౌడ్, ప్రభురెడ్డి, సలాం, అరవింద్‌గౌడ్, శివరామకృష్ణ, శ్రీకాంత్, పాపయ్య, గౌస్, ముకుందం, గట్టేష్, నర్సింలు, రవి, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

**బిజెపి కేంద్ర కార్యాలయంలో...**

74వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మెదక్ పట్టణంలోని బీజేపీ కేంద్రకార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే రాజ్యాంగాన్ని రచించారన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతలను సక్రమంగా నిర్వహించినప్పుడే దేశం అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో...**

74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం మెదక్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేడు దేశంలో అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి వ్యతిరేకంగా పరిపాలన సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ నాయకులు సుప్రభాతరావు, బాలకృష్ణ, ఆంజనేయులు, పట్టణ అధ్యక్షులు ఆంజనేయులు, సురేందర్‌గౌడ్, కృష్ణ, కౌన్సిలర్లు రాజలింగం, అవారి శేఖర్, శ్యాంసుందర్, హఫీజొద్దీన్, శంకర్, శ్రీనివాస్, మంగ మోహన్, లాల్, విక్రమ్, చందు, అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

**కౌడిపల్లి మండలంలో...**

**కౌడిపల్లి, జనవరి 26, ప్రభాతవార్త:** 74వ గణతంత్ర్య దినోత్సవాని పురస్కరించుకుని గురువారం కౌడిపల్లిలో వివిధ ప్రభుత్వ, ప్రైవేట్, కార్యాలయాలలో ఆయా గ్రామాల్లో మువ వ్వన్నెల జెండాను ఏగురవేసి ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఎంపిడిఓ కార్యాలయానికి విద్యార్థులు ర్యాలీ రావడంలో కొంత ఆలస్యం కావడంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు అసహనం వ్యక్తం చేసి ఎంపిపి దలావత్ రాజునాయక్‌తో జెండావిష్కరణ చేయించారు. ఈ విషయమై మండలాధికారులైన ఎంపిడిఓ, తహసీల్దార్‌లను వివరణ కోరగా మండలానికి కొత్తగా వచ్చినందున జెండావిష్కరణకు విద్యార్థులు ర్యాలీగా వస్తారనే విషయం తెలియదని చెప్పారు. కాగా కౌడిపల్లిలో పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు చిలుముల వెంకటేశ్వర్లు రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు, ఎస్‌బిఐలో మేనేజర్, పోలీస్ స్టేషన్‌లో ఎస్సై శివ ప్రసాద్‌రెడ్డి, సామాజిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని బాలికల సూపరింటెండెంట్ డాక్టర్ మనీష్, సంక్షేమ వసతిగృహం, ఎస్టీ, బిసి సంక్షేమ వసతి గృహాల్లో వార్డెన్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు రాధక్రిష్ణ, ఐకెపి కార్యాలయంలో ఎపిఎం సంగమేశ్వర్, ఈజీఎస్‌లో ఎపిఓ పుణ్యదాసు, వ్యవసాయ డివిజన్ శాఖ కార్యాలయంలో ఎడిఎ పద్మ, పంచాయతీరాజ్ డివిజన్ ఆఫీసులో డిఈ ఆమరేశ్వర్, మండల వనరుల కేంద్రంలో ఎంఈఓ, పశువైద్యాయ శాఖ కార్యాలయంలో డాక్టర్ రాజు, తహశీల్దార్ కార్యాలయం ఎదుట తహశీల్దార్ కమలాద్రి, జూనియర్‌కళాశాల ఎదుట ప్రిన్సిపాల్, మండలం లోగల ఐదు అంగన్‌వాడి కేంద్రాలలో ఆయా అంగన్‌వాడి కార్యకర్తలు మువ్వన్నెల జెండాను ఏగురవేసి, స్వీట్లు, పండ్లు పంపిణిచేసి ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో జడ్‌పిటిసి కవితా అమర్‌సింగ్ రాథోడు, బిఆర్ఎస్ అధ్యక్షులు సార రామాగౌడు, జిల్లా రైతు సమన్వయ కమీటీ సభ్యులు కాలేరు శివాంజనేయులు, ఎంపిటీసి కాలేరు మంజుల శివాంజనేయులు, కౌడిపల్లి గ్రామ ఉప సర్పంచ్ చంద్రం శ్రీనివాస్‌గౌడ్, బిఆర్ఎస్ నాయకులు సంబారపు తిరుమల్లేశ్, పిస్కే శెట్టయ్య, అమర్ సింగ్ రాథోడులతో పాటు ఆయా ప్రభుత్వ కార్యాలయాల సిబ్బంది పాల్గొన్నారు.

**శివ్వంపేటలో...**

**మెదక్, జనవరి 26 ప్రభాతవార్త:** శివ్వంపేట మండలంలోని అన్ని గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో అధికారులు, ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు పాల్గొని గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. గ్రామాల్లో భారత్ మాతాకీ జై.. ఐ లవ్ మై ఇండియా అంటూ విద్యార్థులు ర్యాలీలు నిర్వహించడం జరిగింది. శివ్వంపేటలోని తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ శ్రీనివాసచారి, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో నవీన్‌కుమార్, పీఏసీఎస్ కార్యాలయం ముందు చైర్మన్ వెంకట్రామిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచి పత్రాల శ్రీనివాస్‌గౌడ్, గ్రంథాలయం ముందు గ్రంథాలయ అధికారి అర్చన, జిల్లాపరిషత్ పాఠశాల ముందు ప్రధానోపాధ్యాయులు రమేష్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రవికాంత్‌రావు, ప్రభుత్వ ఆసుపత్రి ముందు డాక్టర్ సాయిసౌమ్య, ఐకేపీ కార్యాలయం ముందు ఏపీఎం వెంకట్యేర్లు, పశు వైద్యశాల ముందు డాక్టర్ జె.సంధ్యారాణి, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ప్రిన్సిపాల్ వెంకటసుబ్బయ్య, ప్రభుత్వ గిరిజన బాలుర హాస్టల్ ఆవరణలో వార్డెన్ దర్శన్, కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాల ముందు ప్రిన్సిపాల్ మంజుల, అంగన్వాడీ కేంద్రాల వద్ద ముద్దగళ్ల నవీన్, క్రిష్ణవేణి, మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ముందు మండల అధ్యక్షులు కొడకంచి సుదర్శన్‌గౌడ్, వ్యవసాయ శాఖ కార్యాలయం ముందు వ్యవసాయ అధికారి రమాదేవి తదితరులు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం తహశీల్దార్ శ్రీనివాస్‌చారి, ఎంపీపీ హరికృష్ణ, ఎంపీడీవో నవీన్ కుమార్, సర్పంచి శ్రీనివాస్‌గౌడ్‌లు అధికారులు, ప్రజాప్రతినిధులు రాజకీయ నాయకులను తేనేటి విందుకు ఆహ్వానించారు.

**ఏడుపాయల్లో...**

**పాపన్నపేట, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ మహేందర్, గ్రామ పంచాయితీ వద్ద సర్పంచ్ గురుమూర్తిగౌడ్, పోలీసు ఠాణాలో ఎస్ఐ విజయ్‌కుమార్, ఉన్నత పాఠశాలలో హెడ్మాస్టర్ హరిసింగ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిడిఓ జగదీశ్వర్, కేజీవీబి పాఠశాలలో ఇంచార్జి ఎస్వో మమత, ఏడుపాయల వనదుర్గా భవాని మాత కార్యాలయం వద్ద ఆలయ కమిటి చైర్మన్ బాలాగౌడ్‌లు జాతీయ జండాలను ఎగురవేసి సంబరాలను ఘనంగా జరుపుకున్నారు.

**నర్సాపూర్ మండలంలో...**

**నర్సాపూర్, జనవరి 26.ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను నర్సాపూర్ మండలంలో ఘనంగా జరుపుకున్నారు.. ప్రభుత్వ కార్యాలయాల వద్ద, యువజన సంఘాల వద్ద జాతీయ జెండా ఆవిష్కరణలు చేశారు. నర్సాపూర్ మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి అనిత, నర్సాపూర్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద ఎమ్మెల్యే సిహెచ్.మదన్‌రెడ్డి, మున్సిపల్ కార్యాలయంవద్ద మున్సిపల్‌చైర్మన్ మురళీయాదవ్, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ వెంకట్‌గోపాల్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆర్డీఓ కార్యాలయంలో వద్ద పాలనాదికారి గ్రేసిబాయి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఆంజనేయులు, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, పోలీస్ స్టేషన్‌లో సిఐ షేక్‌లాల్ మధార్, ఎస్ఐ గంగరాజు, ఎక్సైజ్ కార్యాలయంలో ఎక్సైజ్ సిఐ పద్మ, ఐసిడిఎస్ కార్యాలయంలో సిడిపిఓ హేమాభార్గవి, ఇరిగేషన్ కార్యాలయంలో డిఈ బుజ్జిబాబు, ఏఈ మణిభూషన్‌గౌడ్, ఐకెపి ఆఫీస్ వద్ద ఏపిఎం గౌరిశంకర్, నర్సాపూర్ అడ్డా కూలీ వద్ద సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు రాజాగౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు జాతీయ జెండాలను ఆవిష్కరించగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయలు ఆధ్వర్యంలో జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

**వెల్దుర్తి మండలంలో...**

**వెల్దుర్తి, జనవరి 26 ప్రభాతవార్త:** ఉమ్మడి వెల్దుర్తి మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, వాడవాడల్లో, యువజన సంఘాల కార్యాలయాల వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ సురేష్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో వెంకట లక్ష్మమ్మ, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ మధుసూదన్‌గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ముందు ప్రిన్సిపాల్ శ్రీనివాస్, విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద ఏఈ వెంకటేశ్వర్లు, పీహెచ్‌సీ వద్ద డాక్టర్ శిరీష, పీఏసీఎస్ కార్యాలయం ఎదుట చైర్మన్ అనంతరెడ్డి, బీసీ హాస్టల్ వద్ద వార్డెన్ శ్రీనివాస్, ఆయా బ్యాంకుల వద్ద మేనేజర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచి భాగ్యమ్మ ఆంజనేయులు జాతీయజెండాను ఆవిష్కరించారు. అలాగే మాసాయిపేట తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ మాలతి జాతీయ జెండాను ఎగురవేశారు. అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలవద్ద, యువజన సంఘాలవద్ద యువజన నాయకులు, గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచులు జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రమేష్‌గౌడ్, వైస్ ఎంపీపీ సుధాకర్‌గౌడ్, ఎంపీటీసీ మోహన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ అశోక్‌గౌడ్, ఆత్మ కమిటీ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కృష్ణాగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, గంగాధర్, వార్డు సభ్యులు కుమార్, పలువురు నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**మెదక్ మండలంలో...**

**మెదక్, జనవరి 26 ప్రభాతవార్త:** మండలంలో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ప్రధానకూడళ్లవద్ద మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీరాములు జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ యమున జయారంరెడ్డి, వైస్‌ఎంపీపీ ఆంజనేయులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

**కొల్చారం మండలంలో...**

**కొల్చారం, జనవరి 26 ప్రభాతవార్త:** మండలంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం ముందు తహశీల్దార్ చంద్రశేఖర్‌రావు, మండల పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో గణేష్‌రెడ్డి, గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు సర్పంచి కరెంటు ఉమ, పోలీస్‌స్టేషన్ ఆవరణలో ఎస్ఐ సార శ్రీనివాస్‌గౌడ్, మండల విద్యా వనరుల కార్యాలయం ముందు ఎంపీడీవో గణేష్‌రెడ్డి, జూనియర్ కళాశాల ముందు ప్రిన్సిపాల్, బీసీ హాస్టల్ ముందు వార్డెన్ భాన్ సింగ్, గ్రంథాలయం ముందు లైబ్రేరియన్, ప్రభుత్వ ఆసుపత్రి ముందు మండల వైద్యాధికారి రమేష్‌నాయక్, ప్రభుత్వ పశు వైద్యశాల ముందు వెటర్నరీ అసిస్టెంట్ ఆకుల గట్టయ్య, వ్యవసాయ కార్యాలయం ముందు ఏవో శ్వేత, పీఏసీఎస్ కార్యాలయం ముందు చైర్మన్ నాగురి మనోహర్, పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, కేజీబీవీ ముందు ప్రత్యేక అధికారి, సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల ముందు ప్రిన్సిపాల్ శిరీష, సబ్‌స్టేసన్ ముందు విద్యుత్ ఏఈ అహ్మద్ అలీ, సంఘమిత్ర యువజన సంఘం ఆధ్వర్యంలో వివేకానంద విగ్రహం వద్ద అధ్యక్షులు తమ్మలి నవీన్, ఛత్రపతి శివాజీ యువసేన కార్యాలయం ముందు అధ్యక్షులు చౌరిగారి ప్రేమ్, ముదిరాజ్ సంఘం భవనం ముందు అధ్యక్షులు ఆశన్నగారి అంజం, ఐకేపీ ముందు మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్వేత, అంగన్‌వాడీ పాఠశాలల ముందు టీచర్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో గ్రామ పంచాయతీ కార్యాలయాల ముందు ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, కుల సంఘాల కార్యాలయాల వద్ద అధ్యక్షులు జాతీయజెండాను ఎగురవేయడం జరిగింది. సొసైటీ కార్యాలయాల ముందు చైర్మన్లు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

**రామాయంపేట మండలంలో...**

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 26, ప్రభాతవార్త :** రామాయంపేట మున్సిపాలిటీతో పాటు మండలంలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మన్నన్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్, గాంధీ విగ్రహం వద్ద మున్సిపల్ వైస్ చైర్మన్ పుట్టి విజయలక్ష్మియాదగిరి, సొసైటీ కార్యాలయం దగ్గర సొసైటీ చైర్మన్ బాదె చంద్రం, వ్యవసాయ మార్కెట్ ఆవరణలో చైర్మన్ సరాఫ్ యాదగిరి, ఐకెపి కార్యాలయంలో ఏపిఎం రాములు,అయా అధికారులు, ఎక్సైజ్ కార్యాలయం ముందు ఎక్సైజ్ సీఐ జయసుధ, పోలీస్ స్టేషన్‌లో సిఐ చంద్రశేఖర్‌రెడ్డి, స్నేహ జూనియర్ కళాశాలలో కరస్పాండెంట్ వలిశెట్టి సత్యనారాణ, మంజీరా స్కూల్ ముందు జితేందర్‌రెడ్డి, వివేకానంద విద్యాలయంలో ప్రిన్సిపాల్ రామ్ కుమార్, వివేకానంద విగ్రహం వద్ద యూత్ అధ్యక్షుడు దోమకొండ శ్రీనివాస్, సగర సంఘం వద్ద అధ్యక్షులు దోమకొండ చిన్న సిద్దరాములు, స్వర్ణకారుల సంఘంలో అధ్యక్షుడు ఎల్ది లక్ష్మీనారాయణ, వంజరి సంఘం ముందు అధ్యక్షులు కాలేరు హరికిషన్, బీఆర్ఎస్ కార్యాలయం ముందు పట్టణ అధ్యక్షులు గజవాడ నాగరాజుతో పాటు ఆయా పార్టీల కార్యాలయాల ముందు ఆయా అధ్యక్షులు జెండాలు ఎగరవేసి, స్వీట్లు పంచుకుని గణతంత్ర వేడుకల సంబరాలను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలలో విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు బండారి మహేందర్‌రెడ్డి, రాగి సంధ్య ఉమామహేశ్వర్, పడాల శివప్రసాద్‌రావు, మైలారం శ్యాములు, సుభాష్‌రాథోడ్‌తో పాటు పట్టణంలోని మున్సిపల్ కౌన్సిలర్లు, ఆయా పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు, మెప్మా ఆర్‌పిలతో పాటు ఆయా శాఖఅధికారులు, యువజన సంఘాలనాయకులు పాల్గొన్నారు. ఆయా పాఠశాలలో విద్యార్థులు మహనీయుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు.

**నిజాంపేటలో...**

**నిజాంపేట, జనవరి 26, ప్రభాతవార్త :** మండల కేంద్రంలో, అన్ని గ్రామాలలో 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ప్రజాప్రతినిధులు ప్రజలు ఘనంగా నిర్వహించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహశీల్దార్ గంగా ప్రసాద్, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపిపి దేశెట్టి సిద్దరాములు, గ్రామ పంచాయతీ ఆవరణలో సర్పంచ్ అనూష లక్ష్మీనర్సింలు జెండాను ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్, ఇంచార్జి ఎంపిడివో రాజేందర్, పాక్స్ చైర్మెన్ బాపురెడ్డి, ఎంపిటీసీ లహరికృష్ణ, ఉప సర్పంచ్ బాబు, ఆయా గ్రామాల సర్పంచులు అమరసేనారెడ్డి, కృష్ణవేణి మధుసూదన్‌రెడ్డి, అనిల్ కుమార్, వ్యవసాయ శాఖ సిబ్బంది, ప్రజలు పాల్గొన్నారు.


రామాయంపలో మున్సిపల్ కార్యాలయంలో పతాకావిష్కరణ గావిస్తున్న చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్


నిజాంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జెండాను ఎగరవేస్తున్న ఎంపిపి దేశెట్టి సిద్దరాములు

## గ్రామగ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తాం

**-పార్టీ మండల అధ్యక్షుడు సుదర్శన్‌గౌడ్**

**మెదక్, జనవరి 26 ప్రభాతవార్త:** గ్రామగ్రామాన గడపగడపకు కాంగ్రెస్ పార్టీని తీసుకెళ్లి బలోపేతం చేస్తామని ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొడకంచి సుదర్శన్‌గౌడ్ అన్నారు. గురువారం శివ్వంపేటలోని లక్ష్మీదేవి ఆలయం వద్ద కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. రాష్ట్రంలో అధికారమే లక్ష్యంగా అధిష్టానం ఆదేశాల మేరకు అన్ని ప్రాంతాల్లో పార్టీని పటిష్టం చేస్తామన్నారు. ఫిబ్రవరి 6వ తేదీ నుంచి 60 రోజుల వరకు పార్టీ కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలను ఏకం చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన 11 అనుబంధ సంఘాలకు కమిటీలను నియమించి త్వరలో ప్రకటిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరిస్తామన్నారు. రాహుల్‌గాంధీ జోడో యాత్ర సందర్భంగా రేవంత్‌రెడ్డి నాయకత్వంలో అందరం కలిసి పనిచేస్తామన్నారు. సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భాసంపల్లి శ్రీనివాస్, నాయకులు మంతూరి రమేష్‌గౌడ్, జోడు సత్యనారాయణ, బానగారి శ్రీనివాస్, సుక్క శ్రీనివాస్, గొల్ల బాలయ్య, మొగుడంపల్లి ఆనంద్‌గుప్త, అల్లీపూర్ శ్రీనివాస్, వడ్ల ప్రహ్లాద్, పాంబంద కృష్ణ, పిల్లుట్ల రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేషన్ హ్యూమన్ రైట్స్ కార్యాలయం ప్రారంభోత్సవం

**మెదక్, జనవరి 26 ప్రభాతవార్త:** 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జనరల్ సెక్రటరీ బెనీజీ చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర హ్యూమన్ రైట్స్ (హెచ్ఆర్‌సీ) వైస్ ప్రెసిడెంట్ డాక్టరేట్ అవార్డుగ్రహీత రొండ మల్లారెడ్డి కార్యాలయాన్ని శివ్వంపేటలోగురువారం ప్రారంభించడం జరిగింది. సమాజ సేవకు అంకితమై గొప్ప వ్యక్తిగా రాష్ట్రంలో మంచి పేరు సంపాదించుకున్న రొండ మల్లారెడ్డిని హెచ్ఆర్‌సీ నేషనల్ జనరల్ సెక్రటరీ బెనీజీ ప్రముఖంగా అభినందించారు. తమిళనాడు ప్రభుత్వం చేతుల మీదుగా డాక్టరేట్ అవార్డు మల్లారెడ్డి పొందడం గర్వకారణమని ప్రముఖులు మాట్లాడుతూ అన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ మహిళా హ్యూమన్ రైట్స్ అధ్యక్షురాలు షీబాజీ, సౌత్ ఇండియా హెచ్ఆర్‌సీ ఆర్‌జేఎస్. థామస్, హెచ్ఆర్‌సీ వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ కొత్వాల్ దయానంద్, మెదక్ జిల్లా ఎంపీపీ ఫోరం అధ్యక్షులు, శివ్వంపేట మండల పరిషత్ అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, పీఏసీఎస్ వైస్ చైర్మన్ నాయిని వేణుగోపాల్‌రెడ్డి, శివ్వంపేట మండల పార్టీ ప్రధాన కార్యదర్శి తాటికొండ రాజశేఖర్‌గౌడ్, సంతోష్‌రెడ్డి, టింకూ, అశోక్ యాదవ్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## వైష్ణవి పైప్ ఇండస్ట్రీస్‌పై చర్యలు తీసుకోవాలి

**వెల్దుర్తి, జనవరి26 ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవం సందర్భంగా గురువారం దేశ వ్యాప్తంగా సెలవు అయినప్పటికీ మాసాయిపేట మండల కేంద్రంలోని శ్రీ వైష్ణవి పైప్ ఇండస్ట్రీస్‌లో కార్మికులతో పని చేయిస్తున్నారన్న విషయం తెలుసుకున్న ఎమ్మార్పీఎస్, దళిత సంఘాల నాయకులు, గ్రామానికి చెదిన వివిధ సంఘాల నాయకులు ఇండస్ట్రీస్ వద్దకు చేరుకొని కార్మికులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ విషయం తహశీల్దార్ మాలతికి తెలుపగా అక్కడికి ఆమె చేరుకొని వైష్ణవి పైప్ ఇండస్ట్రీస్‌పై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

ఈ కార్యక్రమంలో మ్మార్పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి, స్థానిక సర్పంచి మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ కృష్ణారెడ్డి, మాజీ ఎంపీటీసీ సిద్దిరాములుగౌడ్, ఎర్ర స్వామి, రమేష్, దశరథ, పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింలు, మహేష్, మాజీ ఉప సర్పంచి నాగరాజు, సాయికుమార్, బాలేష్, శ్రీనివాస్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## రామాలయ పునర్నిర్మాణంలో అందరూ భాగస్వాములు కావాలి

**నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి**

**పెద్దశంకరంపేట, జనవరి 26 ప్రభాతవార్త:** రామాలయ పునర్నిర్మాణంలో ప్రజలందరూ భాగస్వాములు కావాలని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని రామాలయం పునర్నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. వేద బ్రాహ్మణుల మంత్రోచ్ఛరణల మధ్య భూమి పూజ చేసిన అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూపాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా సీజీఎస్ పథకం ద్వారా రామాలయ పునర్నిర్మాణానికి నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానన్నారు. ఆలయ కమిటీ 30 శాతం నిధులను బ్యాంకులో జమచేస్తే 70 శాతం నిధులను ప్రభుత్వపరంగా మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జంగం శ్రీనివాస్, ఎఫ్‌సీఐ డైరెక్టర్ విగ్రం శ్రీనివాస్‌గౌడ్, ఆలయకమిటీ అధ్యక్షులు కనకరాజు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు, పట్టణ సర్పంచి సత్యనారాయణ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు లక్ష్మీ రమేష్, నాయకులు విగ్రం వేణుగోపాల్‌గౌడ్, ఆర్ఎన్. సంతోష్‌కుమార్, సుభాష్‌గౌడ్, జాదిగారి గంగాధర్, కందుకూరి రవి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


రామాలయం పునర్నిర్మాణ భూమిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

**ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం వరం...**

ఆడపిల్లలకు సుకన్య సమృద్ధి యోజన పథకం ఒక వరమని నారాయణఖేడ్ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ పథకంలో చేరిన 200 మంది లబ్ధిదారులకు పాస్ పుస్తకాలను గురువారం అందించారు. లబ్ధిదారులు ఖాతాలు తెరవడానికి సుమారు 50 వేల రూపాయలను మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మురళీ పంతులు స్వంతంగా అందించడం అభినందనీయమన్నారు.

**చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించిన ఎమ్మెల్యే...**

వసంత పంచమి సందర్భంగా శ్రీసరస్వతి శిశు మందిరంలో నిర్వహించిన సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమంలో ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి పాల్గొని చిన్నారులతో అక్షరాభ్యాసం చేయించి పలకలను అందించారు. సంస్కృతి సంప్రదాయాలకు శిశుమందిరాలు నిలయాలని ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ అధ్యక్షులు దాదిగారి గంగాధర్, ప్రధానాచార్యులు వీరప్ప, ఆచార్య బృందం పాల్గొన్నారు.

## జోడో యాత్రను విజయవంతం చేయాలి

**టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి**

నర్సాపూర్, జనవరి 26, ప్రభాతవార్త: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకుగాను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్రను విజయవంతం చేయాలని టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల రాజిరెడ్డి, నాయకులు ఆంజనేయులుగౌడ్, సోమన్నగారి లక్ష్మీరవీందర్‌రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు. గురువారం ఎంపిపి క్యాంపు కార్యాలయంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దేశ సమైక్యత కోసం కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు చేపడుతున్న భారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహించి క్షేత్ర స్థాయిలో ప్రచారం చేయాలని ఏఐసిసి, పిసిసి ఇచ్చిన ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించామని తెలిపారు. దేశ సమైక్య సమగ్రత కోసం ప్రజాస్వామ్యం పై జరుగుతున్న దాడికి వ్యతిరేకంగా రాహుల్ గాంధీ చేపట్టిన బారత్ జోడో యాత్ర 3,500 కిలో మీటర్లు సాగిందన్నారు. దేశంలోని ప్రతి పౌరుడికి రాహుల్ గాంధీ సందేశం చేరవేయాలనే ఉద్దేశంతో ఈ యాత్రను చేపడుతున్నట్లు తెలిపారు. యాత్రను ఫిబ్రవరి 6 తేదీ నుంచి ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ యాత్ర 60 రోజుల పాటు కొనసాగుతుందని చెప్పారు. యాత్రలో భాగంగా ఇంటింటికి వెళ్లి కేంద్రంలోని నరేంద్ర మోడి, రాష్ట్రంలో కెసిఆర్ ప్రభుత్వం ఎన్నికల హామీలను అమలు చేయకుండా అనవసరమైన విషయాలను చర్చకు తెచ్చి సమస్యలు సృష్టించి ప్రజలను తప్పుదోవ పట్టింస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లేషం, ఎంపిపి జ్యోతి సురేశ్‌నాయక్, శ్రీనివాస్‌రావు, సుదర్శన్‌గౌడ్ నాయకులు హకీం, పట్టణ అద్యక్షులు ఆంజనేయులుగౌడ్, రిజ్వాన్, సురేశ్‌నాయక్, రాదాకృష్ణాగౌడ్, శ్రీశైలంయాదవ్, ఎద్దు మల్లేష్‌యాదవ్, రశీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం

**వెల్దుర్తి, జనవరి 26 ప్రభాతవార్త:** మండల పరిధిలోని బస్వాపూర్ క్షేత్రంలో వెలసిన శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో గురువారం మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవాన్ని వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ కళ్యాణోత్సవంలో పరిసర ప్రాంత భక్తులు అ ధిక సఖ్యలో పాల్గొని మొక్కులు తీర్చుకున్నారు. కోరిన కోరికలు తీర్చే దేవుడిగా వెలుగొందుతున్న శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి ఆలయంలో భక్తులు అశేషంగా పాల్గొని స్వయంభువుగా వెలసిన మల్లికార్జున స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది.

# గ్రామగ్రామాన మువ్వన్నెల జెండా రెపరెపలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :**
జిల్లా కేంద్రంలో కుమ్మర్లకు కేటాయించిన రెండు ఎకరాల స్థలంలో జిల్లా కుమ్మర్ల సంఘం అధ్యక్షులు దరిపల్లి శ్రీను జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో కుమ్మరి సంఘం నాయకులు వర్కోలు శ్రీను, తరిగొప్పుల రామ చంద్రం, కట్కూరి రవీందర్, నెల్లుట్ల విజయ్, మూడపల్లి భూమయ్య, కొలిపాక సంపత్, గోవిందారం అజయ్, రాములు, స్వామి, రాజు, నాగరాజు, ప్రభాకర్, తిరుపతి, శ్రీనివాస్, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

**పద్మశాలి సంఘంలో...**
జిల్లా కేంద్రంలోని పద్మశాలి సంఘం కార్యాలయ భవనం లో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహిచారు. సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ కస్తూరి సతీష్ జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం నాయ కులు బూర మల్లేశం, ముదిగొండ శ్రీనివాస్, సిరిసిల్ల బాల కిషన్, రమేష్, బిక్షపతి, వంగరి శ్రీశైలం, గోనె మార్కం దేయులు, వైకుంఠం, భాస్కర్, నర్సింలు, సత్యానందం పాల్గొన్నారు.

**మాల సంఘం అధ్వర్యంలో..**
జిల్లా కేంద్రంలోని మాల కుల సంఘం ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వాహించారు. పట్టణంలోని పాత బస్టాండు సమీపంలోగల డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంఅవరణలో కౌన్సిలర్లు సాకి బాల్‌లక్ష్మీఅనంద్, గ్యాదరి రవిలు కుల పెద్దలతో కలిసి జాతీయ జెండాను అవిష్కరించారు. అంతకుముందు డాక్టర్ బి.అర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కుల పెద్దలు తండ భూమయ్య, గ్యాదరి రామస్వామి, బత్తుల శ్రీనివాస్, గ్యాదరి రాజమల్లయ్య, సాకి మల్లేశం, ఎర్ర సురేందర్, గుర్రం మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

**వాసవీ యూత్ క్లబ్, ఆర్యవైశ్య ఫ్యామిలీ అధ్వర్యంలో..**
వాసవీ యూత్ క్లబ్, వాసవిక్లబ్ ఆధ్వర్యంలో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా క్లబ్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో క్లబ్ నాయకులు గంప కృష్ణమూర్తి, పుల్లూరు శివకుమార్, మహేష్, హరికిరణ్, శ్రీధర్, మాంకాల సంతోష్, సతీష్, విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే పట్టణంలోని భారత్‌నగర్ అర్యవైశ్య ఫ్యామిలీ అసోసియేషన్ అధ్వర్యంలో గణతంత్ర వేడుకలు నిర్వహించారు. అధ్యక్షులు నేతి వేణుకుమార్ జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో 25వ వార్డు కౌన్సిలర్ గుండ్ల యోగి, సంఘం నాయకులు శ్యాంప్రసాద్, సత్యనారాయణ, లక్ష్మీనారాయణ, రాజు, శ్రీనివాస్, ప్రకాష్ పాల్గొన్నారు.

**హుస్నాబాద్ మండలంలో...**
**హుస్నాబాద్, జనవరి 26, ప్రభాతవార్త :** 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలను గురువారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బందగా మండలంలోని గ్రామాలలో పలు పాఠశాలల విద్యార్థులు జాతీయ నాయకుల వేషధారణలతో ర్యాలీలు నిర్వహించారు. ఆర్డీవో కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ బిక్షపతి, ఎసిపి కార్యాలయంలో ఎసిపి సతీష్, సిఐ కార్యాలయంలో సిఐ ఎర్రల కిరణ్, హుస్నాబాద్ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సజ్జనపు శ్రీధర్, మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ ఆకుల రజిత వెంకన్న, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో కుమారస్వామి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో నాగరాజు, సహకార సంఘం కార్యాలయంలో సంఘం చైర్మన్ బొలిశెట్టి శివయ్య, టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు వంగ వెంకటరామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు బంక చందు, బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు, సిపిఐకార్యాలయంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడిపె మల్లేష్, మంజులక్క యువసేన కార్యాలయంలో సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజులరెడ్డి, హమాలీ కార్మిక సంఘంలో వైఎస్‌ఆర్‌సిపి నియోజకవర్గ నాయకులు అయిలేని మల్లిఖార్జనరెడ్డి, మత్స్యపారిశ్రామిక సహకార సంఘ కార్యాలయంలో పొన్నం మల్లయ్య, రాగుల శ్రీనివాస్, ఆదర్శ పాఠశాల(మోడల్‌స్కూల్‌లో) ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, పట్టణంలోని బాలుర పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు బందారు మనీల, సెయింట్ జోసఫ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ ఇన్నారెడ్డి, సర్ సివి రామన్ పాఠశాలలో కరస్పాండెంట్ కాయిత నారాయణరెడ్డి, కేరళ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్, అల్లి శైలెందర్, నవభారత్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో పాఠశాల డైరెక్టర్ గంగవేని రాజు, గంగవేని రవి, సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో రాధాసురేందర్‌రెడ్డి, శ్రీచైతన్య పాఠశాలలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అఖిల భారత విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సావుల ఆదిత్య, మండలంలోని పందిల్ల గ్రామ పంచాయతీలో సర్పంచ్ తోడేటి రమేష్, రాములపల్లి గ్రామ పంచాయతీలో సర్పంచ్ గంగం మదన్ మోహన్‌రెడ్డి, జిల్లెలగడ్డలో సర్పంచ్ తరాల లత మహేందర్, మాలపల్లిలో సర్పంచ్ బత్తుల మల్లయ్య, నాగారం గ్రామంలో బత్తుల సునీతశ్రీనివాస్, ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, కుల సంఘాలు,రాజకీయ నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.

**అక్కన్నపేటలో...**
మండల కేంద్రంలో 74వ గణతంత్ర్య వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ సంజీవ్‌కుమార్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ తాండ్ర వివేక్, మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సత్యపాల్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏవో భోగేశ్వర్, బిఆర్ఎస్ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు పెసరు సాంబరాజు, కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య, బిజెపి ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు గొల్లపల్లి వీరాచారి, సిపిఐ ఆధ్వర్యంలో పార్టీ మండల అధ్యక్షుడు కొమ్ముల భాస్కర్, మండలంలోని ఆయా గ్రామాలలో సర్పంచ్‌లు, కుల సంఘాల నాయకులు జాతీయ జెండాలను ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు.

**పుస్తకాల పంపిణీ...**
ప్రొఫెసర్ జయశంకర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అక్కన్నపేట మండలంలోని గుబ్బడి గ్రామంలో 74వ గణతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులకు పుస్తకాలు, పెన్నులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**మర్కుక్ మండలంలో...**
**మర్కుక్, జనవరి 26 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్, కుల, యువజన సంఘాల ఆధ్వర్యంలో మువ్వన్నెల జెండాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ హరీష్‌గౌడ్, మండల ప్రజాపరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిపి పాండుగౌడ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ భాగ్యరేఖ, మేజర్ గ్రామపంచాయతీ ఎదుట సర్పంచ్ భాస్కర్, ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, కుల సంఘాలు, యువజన సంఘాలు, పలు పార్టీ కార్యాలయాల వద్ద మువ్వన్నెల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పలు పాఠశాలల విద్యార్థులు మహనీయుల వేషధారణతో జై భారత్ మాత అంటూ నినాదాలు చేస్తూ గ్రామ పురవీధుల గుండా ర్యాలీలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మర్కుక్ కర్ణాకర్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, ఎంపిడిఓ ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

**ములుగు మండలంలో...**
**ములుగు, జనవరి 26 (ప్రభాతవార్త):** మండల వ్యాప్తంగా 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గల ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు మువ్వన్నెల పతాకాలను ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. ములుగు పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ రంగ కృష్ణగౌడ్, వ్యవసాయ సహకార సంఘం వద్ద అధ్యక్షుడు బట్టు అంజిరెడ్డి, ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ప్రవీణ్‌రెడ్డి, వంటిమామిడి మార్కెట్ కమిటీ కార్యాలయం వద్ద కార్యదర్శి రేవంత్‌లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్పదైన భారత రాజ్యాంగాన్ని రూపొందించిన అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి పెద్దబాల్ లావణ్య అంజన్‌గౌడ్, మార్కెట్ కమిటీ అధ్యక్షుడు జహంగీర్, జెడ్‌పిటిసి నర్సంపల్లి జయమ్మ అర్జున్‌గౌడ్, జిల్లా కో-ఆప్షన్ సభ్యుడు సలీం, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు నర్సింహ్మారెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జుబేర్‌పాషా, ఎంపిపి ఉపాధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, పిఎసిఎస్ వైస్ చైర్మన్ నరేష్‌గౌడ్, ఏఎంసి ఉపాధ్యక్షుడు కోడూరి భూపాల్‌రెడ్డి, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు లింగారెడ్డి, ఎంపిటిసిలు బొద్దు ప్రవీణ్, లింగ హరిబాబు, కెబిఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు కొన్యాల బాల్‌రెడ్డితో పాటు ఆయా గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**మండలాల్లో...**
**బెజ్జ ంకి/మిరుదొడ్డి,/కొమురవెల్లి/తొగుట, జనవరి 26, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని అయా గ్రామాల్లో గురువారం 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతోపాటు కుల సంఘాల వద్ద జాతీయ జెండాలను అవిష్కరించారు. ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ దమ్మని రాము, తహశీల్దా ర్ కార్యాలయంలో విజయ ప్రకాష్‌రావు, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ నరేష్‌రెడ్డిలు జాతయ జెండాలను అవిష్కరించారు. అలాగే మండలంలోని అయా గ్రామాల్లోని గ్రామ పంచాతీయల వద్ద కార్యదర్శులు జాతీయ జెండాలను అవిష్కరించారు. మండలంలోని చీలాపూర్‌లో గల ఊర చెరువు అజాద్ కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా అమృత్ సరోవర్ పథకంలో ఎంపికైనందున కేంద్ర ప్రభుత్వ అదేశాల మేరకు సర్పంచ్ రాగుల మొండయ్య ఆధ్వర్యంలో స్వాతంత్ర సమరయోధుడు కొప్పారపు నారాయణరెడ్డి చేత జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి లింగాల నిర మల, జడ్పీటిసి కనగండ్ల కవిత, అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

**మిరుదొడ్డిలో...**
మండలంలోని అయా గ్రామాల్లో గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, మహనీయుల విగ్రహాల వద్ద మువ్వన్న జెండాలు రెపరెపలాడాయి. మండల కేంద్రంలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ ఉదయశ్రీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ రాజిరెడ్డి, వ్యవసాయ కార్యాలయంలో ఎవో మల్లేశం, అరోగ్య కేంద్రం వద్ద వైద్యాధికారి షమీన, పిఎసిఎస్ కార్యాలయంలో చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎఎంసి కార్యాలయంలో చైర్మన్ వల్లాల సత్యనారాయణ, గ్రామ పంచాయతీ వద్ద సర్పంచ్ రాములు, గాంధీ విగ్రహం వద్ద పంచాయతీ కార్యదర్శి, తెలంగాణ తల్లి విగ్రహం వద్ద టిఆర్ఎస్ నాయకులు ధర్మారం బాబు, నాయి బ్రాహ్మణ సేవా సంఘం వద్ద అధ్యక్షులు బాలయ్య, అంబేద్కర్ విగ్రహం వద్ద దారమల్లయ్యలు జాతీయ జెండాలను అవిష్కరించారు.

**కొమురవెల్లిలో...**
మండలంలోని అయా గ్రామాల్లో 74వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ లక్ష్మీనారాయణ, మల్లికార్జున స్వామి దేవాలయం కార్యాలయం వద్ద ఈవో బాలాజీ, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిడిఓ అనురాధ, పోలీసు స్టేషన్ వద్ద ఎస్ఐ చంద్రమోహన్ బిఆర్ఎస్ కార్యాలయం వద్ద మండల పార్టీ అధ్యక్షులు గీస బిక్షపతి, కాంగ్రెస్ కార్యాలయం వద్ద పార్టీ మండల అధ్యక్షుడు గురువయ్యగౌడ్, బిజెపి కార్యాలయం వద్ద అధ్యక్షులు వెంకటరెడ్డి, సీపీఎం కార్యాలయం వద్ద సత్తిరెడ్డి, టిడిపి కార్యాలయం వద్ద అధ్యక్షులు పబ్బోజి రాములుచారి జాతీయ జెండాలను అవిష్కరించారు.

**తొగుటలో...**
మండల పరిధిలో గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ శ్రీధర్, పోలీసు స్టేషన్‌లో సీఐ కమలాకర్, కాన్గల్ సొసైటీవద్ద చైర్మన్ కన్నయ్యగారి కిషన్‌రెడ్డి, ఎఎంసి కార్యాలయం వద్ద చైర్మన్ దోమల కొమురయ్య, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ జహీర్, ఎంఈఓకార్యాలయం ఎదుట ఎంఈఓ యాదవ రెడ్డి జాతీయజెండాలను అవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి గాంధారి లతనరేందర్‌రెడ్డి, వైస్ ఎంపిపి బాసిరెడ్డి గారి శ్రీకాంత్‌రెడ్డి, కో-అప్షన్ సభ్యులు ఎం.డి.కలిమొద్దీన్, ఎస్ఐ కరుణాకర్‌రెడ్డి, సర్పంచ్ పగాల కొండలరెడ్డి, నాయకులు రమేష్, తిరుపతి, అరుణ్, నరిసింహులు పాల్గొన్నారు.

**చిన్నకోడూరులో...**
మండల పరిధిలోని అయా గ్రామాల్లో 74వ గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. దీంతో ఊరురా.. మూడు రంగుల మువ్వనల జెండాలు రెపరెపలాడాయి. ఎంపిడిఓ కార్యాలయం వద్ద ఎంపిడిఓ శ్రీనివాస్, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ విజయలక్ష్మీ, పోలీసు స్టేషన్‌లో ఎస్ఐ శివనందం, గ్రామ పంచాయతీ కార్యాయలం ఎదుట సర్పంచ్ కాముని ఉమేష్‌చంద్ర, మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద అంబేద్కర్, బాబుజగ్జీవన్‌రావు కమిటీ ఆధ్వర్యంలో బబ్బురు కనకయ్య, బబ్బురు గణేష్‌ల ఆధ్వర్యంలో జాతీయ జెండాను అవిష్కరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఉమేష్‌చంద్ర, టిఅర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కాముని శ్రీనివాస్, ఎంపిటిసి పానుగంటి శారదరమేష్, బబ్బురు కనకయ్య, బబ్బురు మల్లేశం, జంగపల్లి రాజయ్య, మన్నె రాములు, మన్నె అనంద్, కొలని శ్రీను, బబ్బురు యాదగిరి, కొలను శరిత్, కొలను లింగం, జంగపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

**రాయపోల్ మండలంలో...**
**రాయపోల్, జనవరి 26, ప్రభాతవార్త :** 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలు రాయపోల్ మండల కేంద్రంతో పాటు మండల వ్యాప్తంగా అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. పోలీస్‌స్టేషన్‌వద్ద ఎస్ఐ షేక్ మహబూబ్, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సహదేవ్, గ్రామ పంచాయితీ వద్ద సెక్రటరీ శివకుమార్, ప్రాథమిక పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు అబ్దుల్, ఐకెపి కార్యాలయం వద్ద ఏపీఎం దుర్గాప్రసాద్, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో మునయ్య, కస్తూర్బాగాంధీ గురుకుల పాఠశాల వద్ద సుగంధ లత, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద ప్రధానోపాధ్యాయులు కరుణాకర్, వివిధ పార్టీల కార్యాలయల వద్ద ఆయా పార్టీల అధ్యక్షులు, యువజన సంఘాల వద్ద నాయకులు జాతీయ జెండాను ఎగురవేసారు. వడ్డేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 60 మీటర్ల పొడువు గల జాతీయ జెండాతో గ్రామంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ జాతీయ జెండాను బిజెపి రాష్ట్ర నాయకులు రాజాగౌడ్, రవి, వేణు, చందు, మహేష్ పాఠశాలకు అందజేసారు. గణతంత్ర వేడుకల్లో ఎంపీపీ కల్లూరి అనిత, జడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, మార్కెట్ కమిటీ చైర్మన్ ఇప్ప లక్ష్మి, రైతుబంధు మండల అధ్యక్షులు రేకుల నరసింహారెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యులు పర్వేజ్, ఆయా పార్టీల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

**గజ్వేల్ డివిజన్‌లో...**
**గజ్వేల్, జనవరి 26 (ప్రభాతవార్త):** గజ్వేల్ డివిజన్ పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ విద్యాధర్, ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ విజయేందర్‌రెడ్డి, గడా కార్యాలయంలో గడా ప్రత్యేకాధికారి ముత్యంరెడ్డి, మార్కెట్ యార్డులో కార్యదర్శి జాన్‌వెస్లీ, మున్సిపల్ కోర్టు వద్ద జూనియర్ సివిల్ జడ్జి ప్రియాంక, గజ్వేల్ ఏసిపి కార్యాలయం వద్ద ఎసిపి రమేష్, పోలీస్ స్టేషన్‌లో సిఐ వీరప్రసాద్‌లు జెండా ఆవిష్కరణ చేశారు. అలాగే ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి,ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డిలు జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణతల్లి విగ్రహం వద్ద పార్టీ పట్టణ అధ్యక్షుడు నవాజ్‌మీరా జెండా ఆవిష్కరించారు. సిఎం మినీక్యాంపు కార్యాలయంవద్ద ఎఫ్‌డిసి చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి జెండా ఆవిష్కరించారు.

**పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో...**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో అధ్యక్షుడు తలకొక్కుల దుర్గాప్రసాద్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అలాగే విశ్వకర్మ మనుమయ సంఘం అధ్యక్షుడు గడియారం వెంకట్‌చారి కమ్యూనిటీ హాల్ వద్ద జెండా ఆవిష్కరించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, వైస్ చైర్మన్ జకియొద్దీన్, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్‌పిటిసి పంగ మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ పట్టణ యూత్ అధ్యక్షుడు గడియారం స్వామిచారి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**జగదేవ్‌పూర్ మండలంలో...**
**జగదేవ్‌పూర్, జనవరి 26 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో స్థానిక పోలీస్‌స్టేషన్ ఎదుట ఎస్ఐ కృష్ణమూర్తి, ఎంపిడిఓ కార్యాలయం ఎదుట ఎంపిడిఓ శ్రీనివాస్‌వర్మ, తహసీల్దార్ కార్యాలయం ఎదుట తహసీల్దార్ రఘువీరారెడ్డిలు జాతీయ పతాకాలను ఆవిష్కరించి గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అదేవిధంగా మండలంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాల ఎదుట, కుల సంఘాలు, వివిధ పార్టీల ఆధ్వర్యంలో, యువజన సంఘాల ఆధ్వర్యంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గణతంత్ర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని పండుగ సాయన్న విగ్రహ ఏర్పాటు ప్రాంగణం వద్ద ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు రాగుల రాజు జెండా ఆవిష్కరించారు. అదేవిధంగా మాస్టర్ మైండ్, శ్రీచైతన్య, అక్షర, లిరాజపేటలోని సెయింట్ విన్సెంట్ ఉన్నత పాఠశాలల్లో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో మండల వైస్ ఎంపిపి భగవంతం, పిఎసిఎస్ చైర్మన్ ఆలేటి ఇంద్రసేనారెడ్డి, మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్, జగదేవ్‌పూర్ సర్పంచ్ లక్ష్మిశ్రీనివాస్‌రెడ్డి, ఎంపిటిసి కవిత శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ కొంపల్లి కర్ణాకర్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఆలేటి సంతోష్‌రెడ్డి, ఎంపిడిఓ సిబ్బంది ఆంజనేయులు, అనిత, బిఆర్ఎస్ నాయకులు కొంపల్లి శ్రీనివాస్, యువకులు, వివిధ సంఘాల నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**వర్గల్ మండలంలో...**
**వర్గల్, జనవరి 26 (ప్రభాతవార్త):** మండలంలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ సతీష్, గౌరారం పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సంపత్‌కుమార్, ఎంపిడిఓ కార్యాలయంవద్ద ఎంపిడిఓ మేరీ స్వర్ణకుమారి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంవద్ద వైద్యాధికారి హరిత త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించి జెండా వందనం చేశారు. అలాగే మండల పరిధిలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, కార్యాలయాలు, యువజన, కుల సంఘాల వద్ద త్రివర్ణ పతాకాలను ఆవిష్కరించారు.కార్యక్రమంలో జెడ్‌పిటిసి బాలమల్లుయాదవ్, ఎంపిపి లతారమేష్‌గౌడ్, పిఎసిఎస్ చైర్మన్ ఇర్రి రామకృష్ణారెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు వేలూరి వెంకట్‌రెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు దేవగనిక నాగరాజు, వివిధ పార్టీల నేతలు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, వార్డు మెంబర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.


హుస్నాబాద్‌లో జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం


మర్కుక్‌లో జెండా వందనం చేస్తున్న దృశ్యం


ములుగు తహసీల్దార్ కార్యాలయం వద్ద...


చిన్నకోడూరు అంబేద్కర్ విగ్రహం వద్ద...


కొమురవెల్లిలో మల్లికార్జునస్వామి దేవాలయ వద్ద....


రాయపోల్ ఎంపీడీవో కార్యాలయం వద్ద


గజ్వేల్‌లో జెండా ఆవిష్కరిస్తున్న కమిషనర్ విద్యాధర్



గజ్వేల్ సిఎం మినీ క్యాంపు కార్యాలయం వద్ద...


జగదేవ్‌పూర్ ఎంపిడిఓ కార్యాలయం వద్ద...


అలిరాజపేటలో విద్యార్థులు చేస్తున్న విన్యాసాలు


వర్గల్ తహసీల్దార్ కార్యాలయం వద్ద...

శ్రీ సంతోషిమాత దేవాలయంలో
## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**సిద్దిపేట రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** జిల్లా కేంద్రంలోని పటేల్ పురలోగల శ్రీసంతోషిమాత దేవాలయంలో గురువారం వసంత పంచమి వేడుకలు ఆలయ చైర్మన్ మాంకాల నవీన్‌కుమార్, పాలక మండలి సభ్యుల అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శ్రీసరస్వతీ అమ్మవారికి ఉదయం అభిషేకం, ప్రత్యేక పూజలు, కుంకుమ పూజ, చిన్నారులకు అక్షరాభ్యాసం, పుష్పార్చన నిర్వహించారు. భక్తులకు పంచ ప్రసాదాల వితరణ పెన్నులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు గందె మాధురీరమేష్, కొమురవెల్లి కళ్యాణి, గాదగోని సత్యంగౌడ్ కళావతి, పోకల సంతోష్ కుమార్, కాముని ప్రభాకర్, కృష్ణ, పాలనాధికారి విశ్వనాథ్‌శర్మ, అర్చకులు మధుసూదన్ శర్మ, ప్రధాన అర్చకులు రామక్రిష్ణ, అలయ సిబ్బంది శంకర్, వాసు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**విద్యాధరిలో...**
**వర్గల్, జనవరి 26 (ప్రభాతవార్త):** శ్రీవిద్యాసరస్వతీ క్షేత్రంలో గురువారం వసంత పంచమి(శ్రీపంచమి) వేడుకలు వైభవంగా జరిగాయి. ఇందులో భాగంగా అమ్మవారికి ఉదయం విశేష పంచామృత అభిషేకం, పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీవిద్యాసరస్వతీ అమ్మవారి పల్లకి సేవను నిర్వహించారు. 56 రకాల మధుర పదార్థములతో చెప్పన్‌భోగ్ నివేదన శ్రీవిద్యాజ్యోతి దర్శనము చేశారు. భక్తులతో లక్ష పుష్పార్చన చేయడం జరిగింది. రాత్రి 7గంటలకు ప్రదోషకాల శ్రీచక్ర పూజ నిర్వహించారు.జంట నగరాలైన సికింద్రాబాద్, హైద్రాబాద్‌ల నుండే కాకుండా వివిధ ప్రాంతాల నుండి భక్తులు భారీగా తరలిరావడంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఆలయానికి వచ్చిన భక్తులు పెద్దసంఖ్యలో చిన్నారులకు అక్షరాభ్యాసాలు చేయించారు.భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లుచేశారు. ఇదిలావుండగా వసంత పంచమి సందర్భంగా శ్రీవిద్యాసరస్వతీ అమ్మవారిని పలువురు ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు సైతం దర్శించుకున్నారు.

## బిజెపి పాలిత రాష్ట్రాలలో రైతులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తి వేయాలి

**సిద్దిపేట రూరల్, జనవరి 26, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం రైతు వ్యతిరేఖ చట్టాలు ఉపసంహరించుకున్న సమయంలో రైతులకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని టి.రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మూడ శోభన్ డిమాండ్‌చేశారు. కేంద్ర ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర కమిటీ పిలుపు మేరకు గురువారం టి.రైతు సంఘం జిల్లా కమిటీ అధ్వర్యంలో ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామినాథన్ కమిటీ సిఫార్సుల ప్రకారం మద్దతు ధర చట్టం తీసుకరావాలన్నారు. రైతు రుణాల మాఫీకి పార్లమెంటులో రుణ విమోచన చట్టం అమలుచేయాలన్నారు. విద్యుత్ సవరణ బిల్లును వెంటనే ఉసంహారించుకోవాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో రైతులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తి వేయాలన్నారు. అటవీ హక్కుల చట్టం ప్రకారం అర్హులైన అందరికీ హక్కుపత్రాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమం లో సంఘం నాయకులు చలారపు తిరుపతిరెడ్డి, సత్తిరెడ్డి, అముదాల మల్లారెడ్డి, గోపాలస్వామి, రాళ్లబండి శ్రీధర్, అరవింద్, భాస్కర్, రవికుమార్, కృష్ణారెడ్డి, కనకచారి, రాజవర్ధన్‌రెడ్డి, బాల్‌రెడ్డి, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయునికి తెలంగాణ గ్రామీణ ఇన్నోవేషన్ అవార్డు

**అక్కన్నపేట, జనవరి 26, ప్రభాతవార్త :**
మండలంలోని అంతకపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల భౌతిక రసాయనశాస్త్ర ఉపాధ్యాయుడు చింతకింది శ్రీనివాస్ తెలంగాణ గ్రామీణ ఇన్నోవేషన్ అవార్డుకు ఇటీవల ఎంపిక కాగా 74వ ఘనతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ అవార్డును గురువారం రోజున గ్రామ సర్పంచ్ ఇర్రి లావణ్యరాజిరెడ్డి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించి అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కంది రజితశ్రీనివాస్‌రెడ్డి,ఉపసర్పంచ్ సమ్మయ్య,కార్యదర్శి వెంకటేశ్వరరావు,పాఠశాల చైర్మెన్ కాశబోయిన రజితరవి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగానాయక్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## కోఆపరేటివ్ సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**మిరుదొడ్డి, జనవరి 26, ప్రభాతవార్త:** కోపరేటివ్ సొసైటీ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని పిఎసిఎస్ చైర్మన్, డీసీసీబీ డైరెక్టర్ బక్కి వెంకటయ్య అన్నారు. గురువారం జడ్పీటిసి సుకూరి లక్ష్మీ, సర్పంచ్ రాములు, అత్మ కమిటీ చైర్మన్ భాస్కరాచారి, ఎఎంసి చైర్మన్ వల్లాల సత్యనారాయణ, వైస్ చైర్మన్ లింగాల రాజలింగారెడ్డి, సొసైటీ పాలకవర్గ సభ్యులతో కలిసి నూతనంగా నిర్మించిన పిఎసిఎస్ భవనాన్ని వెంకటయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సొసైటీ పంట రుణాలతో పాటు బంగారు, వాహనాలు,గృహ రుణాలు, పౌల్ట్రీ, డైరీ రంగాలకు గానూ కార్పోరేట్ బ్యాంకింగ్ తరహాలో అన్‌లైన్ సేవలు అందిస్తుందన్నారు. మండలంలోని రైతులు సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి పోలీసు రాజులు, ఎంపిటిసి సుతారి నర్సింలు,వార్డు సభ్యులు తోకల శ్రీనివాస్‌రెడ్డి, నేరెళ్ల శ్రీకాంత్, మండల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తోట అంజిరెడ్డి, పిఎసిఎస్ కార్యదర్శి రాజు, సిబ్బంది భగవాన్, అశోక్ పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో యువకుడి ఆత్మహత్య

**ములుగు, జనవరి 26 (ప్రభాతవార్త):**
ఆర్థిక ఇబ్బందులు తాళలేక వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ములుగు మండలం తునికిబొల్లారం గ్రామంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తునికిబొల్లారం గ్రామానికి చెందిన బందాల నర్సింలు(30) గతకొద్ది రోజులుగా మద్యానికి బానిసై ఆర్థిక ఇబ్బందులు పెరిగిపోవడంతో మనస్థాపం చెంది బుధవారం రోజూలాగే వ్యవసాయ పొలం వద్దకు వెళ్లివస్తానని కుటుంబసభ్యులకు చెప్పి వెళ్లి అక్కడే పురుగులమందు సేవించి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోగా అతనిని గమనించిన స్థానికులు వెంటనే లక్ష్మక్కపల్లి ఆర్‌విఎం ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ బుధవారం రాత్రి మృతిచెందాడు. నర్సింలు మృతిపై ఎలాంటి అనుమానాలు లేవని కుటుంబసభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రంగ కృష్ణ తెలిపారు.

## దేవాలయాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ రోజాశర్మ**

**చిన్నకోడూరు, జనవరి 26, ప్రభాతవార్త :** బిఆర్ఎస్ ప్రభుత్వం దేవాలయాల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని సిద్దిపేట జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అన్నారు. మండలపరిధిలోని అనంతసాగర్ గ్రామ శివారు లోనిగల సరస్వతీదేవి అలయంలో వసంత పంచమి సందర్భంగా అమ్మవారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతిదేవి అన్నారు. దేవాలయం చిన్నారులకు అక్షరాభ్యాసం చేస్తే బాగా చదువు వస్తుందని భక్తుల నమ్మకమన్నారు. ఏళ్ల తరబడి అక్షరాభ్యాసాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మూడు రోజుల పాటు అలయంలో వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

## అనుమానాస్పదస్థితిలో వ్యక్తి మృతి

**-సంఘటనా స్థలాన్ని పరిశీలించిన ఎసిపి రమేష్**

**గజ్వేల్, జనవరి 26 (ప్రభాతవార్త):** అనుమానాస్పదస్థితిలో ఓవ్యక్తి మృతి చెందిన సంఘటన గజ్వేల్ మండలం జాలిగామ గ్రామంలో జరిగింది. వివరాలిలా ఉన్నాయి. జాలిగామ గ్రామానికి చెందిన కామల్ల కృష్ణ అనే వ్యక్తి బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో ఇంట్లో నుండి బయటకు వెళ్ళగా గురువారం ఉదయం గ్రామ శివారులో శవమై కనిపించాడు. మృతుని భార్య లక్ష్మి తెలిపిన వివరాల ప్రకారం తన భర్త కృష్ణకు తమ కులం వారితో గొడవ జరిగిందని వారే నా భర్తను హత్య చేశారని ఆరోపించారు. ఇదిలా ఉండగా అనుమానాస్పద స్థితిలో మృతిచెందిన వ్యక్తి వద్దకు డాగ్‌స్కాడ్, క్లూస్‌టీంను రప్పించి వివరాలు సేకరించారు. కాగా గజ్వేల్ ఎసిపి రమేష్ సంఘటన విషయం తెలుసుకొని గ్రామానికి వెళ్ళి పరిశీలించారు. మృతుని తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్లు గజ్వేల్ సిఐ వీరప్రసాద్ తెలిపారు.

## పంచవటి క్షేత్రంలో ఘనంగా వసంత పంచమి
-చిన్నారుకలు అక్షరాభ్యాసం

**న్యాల్‌కల్, జనవరి 26, ప్రభాతవార్త:** గల గల మంటూ పారుతున్న మంజీరా నది తీరంలో పంచవటి క్షేత్రంలో కొలువున్న అక్షర స్వరూపిణి సరస్వతి మాత ఆలయం వసంత పంచమి పర్వదినాన్ని పురష్కరించుకుని చిన్నారులతో కిటకిట లాడింది. ఆలయంలోని అమ్మవారిని రంగు రంగు పూలతో, పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆయా గ్రామాలకు చెందిన మహిళలు మంజీరా తీరం నుంచి ఆలయం వరకు అమ్మ వారిని స్మరిస్తూ భోనాలు తీశారు. ఆలయ ప్రాంగణంలో ఆయా ప్రాంతలకు చెందిన చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. ఆలయ పరిసరాలను చిన్నారుల కేరింతలు, ఆటలతో సందడిగా మారింది. జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేశం, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్‌లు తమ సిబ్బందితో కలిసి ఆల యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పంచవటి క్షేత్రంలో కొలువున్న సరస్వతి అమ్మవారితో పాటు భక్తులు ద్వాదశజ్యోతిర్లింగాలను, పద్మావతి సమేత వెంకటేశ్వర స్వామిని, సాయిబాబాను, ప్రత్యక్ష దైవ సూర్యభగవానులను దర్శించుకున్నారు.

### ప్రశంసా పత్రం అందుకున్న జాన్నుబాయి

**సిర్గాపూర్, జనవరి 26 ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండల ఎంపీపీ మండల పరిషత్ కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్‌గా పని చేస్తున్న జాన్నుబాయికి జిల్లా పంచాయతీ అధికారి ప్రశాంస పత్రాన్ని అందుకున్నారు. ఆమె చేస్తున్న పనితీరును గుర్తించి అవార్డును అందజేశారు.

## బాల్యంలో నేర్చుకున్న పాఠాలే భవిష్యత్తుకు బాటలు వేస్తాయి
-ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం


విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

**మర్కుక్, జనవరి 26 (ప్రభాతవార్త):**
చిన్నారులు బాల్యంలో నేర్చుకున్న విద్యాబుద్ధులే భవిష్యత్తులో ఉన్నత శిఖరాలు అధిరోహించడానికి ఉపయోగపడుతుందని ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మరాంచంద్రం, వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు కర్ణాకర్‌రెడ్డిలు అన్నారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల పరిధిలోని దామరకుంట ప్రాథమిక పాఠశాలలో 141 మంది విద్యార్థినీ విద్యార్థులకు క్రీడా దుస్తులను సుమారు రూ.60వేల వ్యయంతో విద్యార్థులకు అందజేశారు. విద్యార్థులకు క్రీడా దుస్తులు అందజేయడం పట్ల ఎంపిటిసిల ఫోరం మండల అధ్యక్షుడు కృష్ణయాదవ్, స్థానిక సర్పంచ్ గాయత్రిబాల్‌నర్స య్య, పాఠశాల ఉపాధ్యాయ బృందం ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆంజనేయులు, గజ్వేల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పత్తి బాబు, ఎస్ఎంసి చైర్మన్ చంద్రమౌళిచారి, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు మహేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు రజిత, ఉపాధ్యాయులు శ్రీనివాస్, అన్నపూర్ణ, నాయకులు కృష్ణ, సాయి, సంతోష్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహానుభావుల త్యాగ ఫలితంగానే ప్రజలు హక్కులు పొంది స్వేచ్ఛగా జీవిస్తున్నారు
ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి

**చిన్నశంకరంపేట,జనవరి 26, ప్రభాతవార్త:**
మహానుభావుల త్యాగ ఫలితంగానే ప్రజలు హక్కుల పొంది స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని మడూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గణతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆమె పాల్గొని మాట్లాడారు.విద్యార్థులతో కలిసి నృత్యం చేసి వారిని ఉత్తేజ పరిచారు. క్రీడా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులను అందించారు. మన ఊరు-మన బడి పనులను పరిశిలించి అధికారులకు పలు సూచనలను చేశారు. విద్యార్థులు కష్టపడి చదవి అటు తల్లితండ్రులకు, ఇటు ఉపాధ్యాయులకు మంచి పేరును తేవాలని ఆమె సూచించారు. అదనపు తరగతి గదుల నిర్మాణానికి కూడ నిధులను మంజూరు చేస్తానని హామి ఇచ్చారు. అనంతరం 20లక్షల రుపాయలతో గ్రామంలో నిర్మించనున్న ఆరోగ్య ఉప కేంద్ర భవనానికి ఆమె శంఖుస్థాపన చేశారు. సహకార సంఘం సమావేశ మందిరాన్ని ప్రారంభించారు. అంబేద్కర్ స్పూర్తితో తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారని రాష్ట్ర ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి దేశమే గర్వపడేలా తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి చెందుతుందన్నారు.జిల్లా వ్యాప్తంగా 52 వేల మందికి పైగా వివిధ రకాల పెన్షన్లను అందిస్తున్నామని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యురాలు మాధవి, మడూర్ సహకారం సంఘం చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచి నర్స మ్మ, తహసీల్ధార్ మహెంద్‌గౌడ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజు, రైతు బంధు మండల అధ్యక్షుడు లక్ష్మారెడ్డి, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు పూలపల్లి యాదగిరి, ఎంపీటీసీ సభ్యురాలు విజయలక్ష్మీ, సింగిల్ విండో చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

## కొడుకుకు అంత్యక్రియలు నిర్వహించిన తల్లి
టి.మాందాపూర్‌లో ఘటన

**చిన్నశంకరంపేట,జనవరి 26, ప్రభాతవార్త:**
కాటికి కాలుచాపిన తనకు ఉన్న కోడుకు తనను కంటికి రెప్పలా కాపాడుతాడని అనుకుంటే కుమారుడు ఆకాల మరణం ఆ తల్లికి పుట్టెడు దుఖాన్ని మిగిల్చింది. మండల పరిధి టి.మాందాపూర్ గ్రామానికి చెందిన సత్యానారాయణ గురువారం చెరువలో పడి ఆత్మహత్య చేసుకున్న విషయం తెలిసిందే. పదెళ్ళ క్రితం భార్య మమతతో గోడవ జరిగి టెక్మాల్‌లో ఉండే తల్లి వద్దనే ఉంటుంది. భర్త మరణం విషయం తెలిసి కూడ కూతురు, కుమారుడు, భార్య ఎవరూ అంత్యక్రియలకు రాలేదు. వృద్దాప్యంలో ఉన్న తల్లి నర్స మ్మ కోడుకు అంత్యక్రియలను తానే నిర్వహిస్తానని వచ్చి చితికి నిప్పంటించింది. అందరు ఉండి కూడ నా కుమారుడు ఒంటరి వాడుగా వెళ్లిపోయాడని రోదిస్తున్న ఆ తల్లిని చూసి అక్కడున్నవారిని కంటతడి పెట్టించింది. కనీసం మరణిస్తే భార్య,కుమారుడు, కూతురు రాకపోవడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## చిన్నశంకరంపేటలో ఘనంగా గణతంత్ర వేడుకలు

**చిన్నశంకరంపేట,జనవరి 26, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకోని గురువారం చిన్నశంకరంపేట మండల కేంద్రంలోని తహసీల్ధార్ కార్యాలయంలో మహెందర్ గౌడ్, మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు ఎంపీడీవో ప్రవిణ్, పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐ సుభాష్‌గౌడ్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, కస్తూర్బాగాంధి పాఠశాల, ఆదర్శ పాఠశాలల ముందు ప్రిన్సిపల్‌లు నాగేంద్ర, గీతా, శ్రీదేవిలు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆగ్రహారంలో నాయకులు యాదవరావు ప్రాథమిక పాఠశాలలో విద్యార్ధులకు పుస్తకాలను అందించారు. ఖాజాపూర్‌లో ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు నర్సింగరావు బహుమతులను అందించారు. చిన్నశంకరంపేట జూనియర్ కళాశాల విద్యార్థి కుంగ్‌ఫూ, కరాటెలో గోల్డ్‌మెడల్ సాధించిన మానసను ప్రిన్సిపల్ నాగేంద్ర ఘనంగా సన్మానించారు. గణిత ఉపాధ్యాయుడు భూపాల్‌రెడ్డి ఆమెకు 2వేల నగదును అందించారు.

### కేతకిలో అర్ధమండల శివదీక్షల స్వీకరణ

**ఝరాసంగం, జనవరి 26, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఝరాసంగంలో పార్వతీ దేవి సమేతంగా కొలువున్న శ్రీ కేతకి సంగమేశ్వర స్వామి ఆలయంలో గురువారం భక్తులు అర్ధమండల శివదీక్షలను స్వీకరించారు. అంతకు ముందు అమృతగుండంలో పుణ్యస్నానాలు ఆచరించి ఆలయంలో గర్భగుడిలో జంగమ స్వాములు మంత్రాలు వల్లిస్తుండగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ ఆవరణలో శివదీక్షలను స్వీకరించారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం


ఖేడ్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జెండాను ఎగురవేస్తున్న ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి


జాతీయ జెండాలను ఆవిష్కరిస్తున్న మున్సిపల్ చైర్మన్ దృశ్యం


తహసీల్దార్ కార్యాలయం ముందు జండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ కిష్టయ్య దృశ్యం

# ఘనంగా గణతంత్ర వేడుకలు

## వీధి వీధినా రెపరెపలాడిన త్రివర్ణ పతాకాలు

**జహీరాబాద్, జనవరి 26 ప్రభాతవార్త:** భారత 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను గురువారం జహీరాబాద్ పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మండలాల్లో ఆయ గ్రామాల్లో ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయ విద్య సంస్థల్లో వ్యాపార కార్యాలయాలపై జాతీయ జెండాను ఎగురవేశారు. గురువారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కోనింటి మానిక్‌రావు జెండాను ఎగురవేశారు. కోర్టు కార్యాలయంపై సినియర్ సివిల్ జడ్జీ సూరి కృష్ణ, ఆర్డీఓ కార్యాలయంలో రమేష్‌బాబు,జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం మున్సిపల్ కార్యాయలంలో కమిషనర్ మల్లారెడ్డి, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షులు గిరిధర్‌రెడ్డి,తహశీల్దార్ కార్యాలయంలో జె.స్వామి, ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ అస్లం ఫారుక్, ఆర్టీసీ డిపోలో డీఎం రజీని కృష్ణ,ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో డాక్టరు శేషగిరిరావు, జాతీయ జెండాను ఎగురవేశారు.పట్టణంలోని వివిధ ప్రైవేట్ జూనియర్ కళాశాలలు పాఠశాలలపై విద్యా సంస్థల కరసానండెంట్లు, ప్రిన్సిపాల్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. శాంతినగర్‌లో ముదిరాజ్ సంఘం కార్యాలయంలో అ ధ్యక్షులు నారాయణ ముదిరాజ్, ఫ్రూట్ మార్కెట్ అసోసియేషన్ కార్యాలయంపై టీపీసీసీ నాయకులు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మకమిటీ చైర్మన్ ఎస్.పెంటారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ మంకాల్ సుభాష్,, కేతకీ ఆలయ కమిటీ చైర్మన్ నిలా వెంకటేశం, తెరాస నాయకులు ఎండి తన్వీర్, జి.గుండప్ప, షేక్ పరీద్, విజయ్‌కుమార్, పట్ణ అధ్యక్షులు సయ్యద్ మోయు, పట్టణ అధ్యక్షులు సయ్య ద్ మోయుద్దిన్, మాజీ కౌన్సిలర్ నామ రవికిరణ్, మహిళ నాయకురాలు సరస్వతిరెడ్డి షీలా రమేష్, మం జూల, మాజీ.జడ్పీటీసీ మానిక్యమ్మ రమాదేవి, బిఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు. పట్టణంలోని వసంత విహర్ లోని ప్రముఖ సామాజీక ఉద్యమకారులు ఢిల్లీ వసంత్ కార్యాలయంలో ఢిల్లీ వర్సెస్ జాతీయ జెండాను ఎగురవేశారు.

### కందిలో..
**కంది, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు, విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. కందిలోని తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్ జాతీయ జండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిడిఓ విశ్వ ప్రసాద్, ఎంపిపి అధ్యక్షురాలు సరళా పుల్లారెడ్డి, డిప్యూటీ తహసీల్దార్ దినేష్‌రెడ్డి, ఆర్ఐ మల్లికార్జున్‌గౌడ్, సర్వేయర్ శ్రీనివాస్, ఫాతిమా, సయ్యద్ జాకీర్, వరలక్ష్మి, స్వరూప, సిహెచ్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

### చౌటకూరులో..
**చౌటకూరు, జనవరి 26, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. చౌటకూరులో తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ కిష్టయ్య జాతీయ జండాను ఆవిష్కరించారు. మండల కేంద్రమైన చౌటకూరు పంచాయితీ కార్యాలయ ఆవరణలో గ్రామ సర్పంచ్ వీరమణి మొగులయ్య, పాఠశాలల్లో ప్రధానోపాధ్యాయులు, గ్రామాల కూడ ళ్లలో యువ జన సంఘాల ఆధ్వర్యంలోన సంఘాల నాయకులు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గారెల నరసింహులు, కురుమ, గొల్ల సంఘం అధ్యక్షులు లింగమయ్యులు, భారతీయ జనతా పార్టీ నాయకులు రామ్‌రెడ్డి, అంగన్‌వాడి కేంద్రాల్లో జాతీయ జండాలను ఆవిష్కరించి వేడుకలను జరుపుకున్నారు. పుల్కల్‌లోని పోలీసు ఠాణాలో ఎస్ఐ గణేష్ జాతీయ జండాను ఆవిష్కరించారు. తహసీల్దార్ కార్యాలయంలో ఇంచార్జి తహసీల్దార్ వంశీధర్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ మధు లత, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, కేజీబీవి మోడల్ పాఠశాలతో పాటు ఆయా ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ఆయా పాఠశాలల ప్రిన్సిపాల్‌లు, ప్రధానోపాధ్యాయులు జండాలను ఎగురవేశారు.

### మనూర్‌లో..
**మనూర్, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మనూర్‌తో పాటు ఆయా గ్రామాల్లోని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలను అందంగా ముస్తాబు చేశారు. తహసీల్దార్ కార్యాలయం ముందు తహసీల్దార్ తారాసింగ్, మండల పరిషత్ ముందు ఎంపిడిఓ షాజిలోద్దిన్, పోలీసు ఠాణాలో ఎస్ఐ లక్ష్మణ్, వ్యవసాయ కార్యాలయం ముందు ఏఓ శ్రీనివాస్‌రెడ్డి, ఐకెపి వద్ద వంశీకృష్ణ, వసతి గృహం వద్ద వార్డెన్ రాజిరెడ్డి, పిహెచ్‌సి వద్ద డాక్టర్ రవికుమార్, ఆయా పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జండాను ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి అధ్యక్షురాలు కొంగరి జయశ్రీమోహన్‌రెడ్డి, సర్పంచ్ శివాజీరావుఉ, మండల పరిషత్ ఉపాధ్యక్షులు రాములు, ఎంపిటిసి సభ్యులు పెంటయ్య, నాయకులు నాగేంద్రరావుఉ, సిద్దారెడ్డి, మన్నన్ గాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఎస్‌బిఐ ఫౌండేషనన,భవిష్య భారత్ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా 5 గ్రామాలకు చెందిన విద్యార్థులకు టాలెంట్ టెస్ట్‌లు నిర్వహించారు. మొదటి మూడు స్థానాల్లో నిలిచిన 15 మంది విద్యార్థులకు స్కాలర్‌షిప్, స్టడీ కిట్లను అందచేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు మేనేజర్ వినయ్, వెంకటేశ్వర్లు, చంద్రకళతో పాటు పాఠశాలల ఉపాధ్యాయులు,ర తవిద్యార్థులు పాల్గొన్నారు.

### మెటల్‌కుంటలో..
**న్యాల్‌కల్, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని మెటల్‌కుంట గ్రామంలో గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభ చాటిన క్రీడాకారులకు గురువారం బహుమతులను అందచేశారు. గ్రామ పంచాయితీ ఆధ్వర్యంలో గ్రామస్థులకు నిర్వహించి క్రీడా పోటీలను జహీరాబాద్ డిఎస్‌పి రఘు, జహీరాబాద్ రూరల్ సిఐ నోముల వెంకటేష్, హద్నూర్ ఎస్ఐ వినయ్‌కుమార్‌లు ప్రారంభించగా గ్రామస్థులు కబడ్డీ, వాలీబాల్, క్రికెట్, కో-కో, షటిల్ తదితర ఆటలు ఆడిన విషయం పాఠకులకు విధితమే. క్రీడా పోటీల్లో గెలుపొందిన క్రీడాకారులకు, జట్లకు గ్రామ సర్పంచ్, మండల సర్పంచుల ఫోరం ప్రధాన కార్యదర్శి పీటర్ రాజు ఆధ్వర్యంలో బహుమతులను పంపిణి చేశారు. గురువారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్‌రావు కుల్‌కర్ణి జాతీయ జండాను ఆవిష్కరించి ఆటల పోటీల్లో ప్రతిభ చాటిన వారికి బహుమతులను అందచేశారు.

### కంగ్టిలో..
**కంగ్టి, జనవరి26 ప్రభాతవార్త:** కంగ్టి మండల పరిధిలోని అన్ని గ్రామాలలోని పంచాయితీ కార్యాలయాలలో గురువారం 74వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా మండలంలోని పాఠశాలలు, కళాశాలలు, వారం రోజులుగా నిర్వహించిన క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులను అందజేశారు. విద్యార్థులు గ్రామాల్లోని పుర వీధుల గుండా ర్యాలీ నిర్వహిస్తూ జై జవాన్.. జై కిసాన్ అంటూ నినాదాలు చేశారు. స్థానిక ఎంపీపీ సంగీత వెంకట్‌రెడ్డి తహశీల్దార్ కార్యాలయంలో జాతీయ జెండాకు హారతి ఇచ్చారు. అదేవిధంగా ఆయా శాఖల కార్యాలయాల్లో అధికారులు, గ్రామాల్లో యువజన సంఘాలు, ప్రజలు తదితరులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.

### నాగల్‌గిద్దలో..
**నాగల్‌గిద్ద, జనవరి 26, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో గురువారం గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల నాగల్‌గిద్దలోని తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఓ, ఆయా గ్రామ పంచాయితీల వద్ద గ్రామాల సర్పంచులు, పాఠశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు జాతీయ జండాలను ఎగురవేసి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

### న్యాల్‌కల్‌లో..
**న్యాల్‌కల్, జనవరి 26, ప్రభాతవార్త:** చిన్నారులు దేశ నాయకుల వేషాధారణతో, చిలిపి చిలిపి అడుగులు వేస్తూ భారత్ మాతాకీ జై, జై జవాన్ జై కిసాన్ లాంటి నినాదాలు చేస్తూ నిర్వహించిన ర్యాలీలతో గ్రామాల ఆకట్టుకున్నాయి. గణతంత్ర దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం మండల కేంద్రమైన న్యాల్‌కల్‌తో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లో పర్వదినాన్ని ఘనంగా ఆనందోత్స వాలతో జరుపుకున్నారు. మండల కేంద్రమైన న్యాల్‌కల్‌లోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ ఆంటోని మండల పరిషత్ ముందు ఎంపిపి అధ్యక్షురాలు అంజమ్మ, గ్రామ పంచాయితీలో సర్పంచ్ మఠం శివశంకరయ్య స్వామి, ఆయా పంచాయితీ కార్యాలయాల వద్ద గ్రామాల సర్పంచులు న్యాల్‌కల్, హద్నూర్ సొసైటీల వద్ద చైర్మన్లు సిద్దిలింగయ్యస్వామి, ఎక్కెల్లి జగన్నాథ్‌రెడ్డి, రైతు వేదికల వద్ద ఏఇఓలు, పాఠశాలలు, కళాశాలల వద్ద ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్‌లు, జాతీయ జండాలను ఆవిష్కరించి సంబరాలు ఘనంగా జరుపుకున్నారు.

### నారాయణఖేడ్‌లో..
**నారాయణఖేడ్, జనవరి 26 ప్రభాతవార్త:** నారాయణఖేడ్ పట్టణంతో పాటు మండలంలోని ఆయా గ్రామాల్లోని, ప్రభుత్వ కార్యాలయాల్లో గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. గురువారం నారాయణఖేడ్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాయలంలో ఎమ్మెల్యే ఎం.భూపాల్‌రెడ్డి గణతంత్ర్య దినోత్సవ జెండాను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ రుబినాబేగం నజీబ్, ఆర్డీఓ కార్యాలయంలో అంబాదాస్ రాజేశ్వర్, తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మురళీ, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ కళింగ కృష్ణకుమార్, ఆర్‌డబ్ల్యు.ఎస్. కార్యాలయంలో పణి వర్మ, ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్య క్షురాలు కర్ర చందీబాయి,, ఇంటిగ్రేటెడ్ హాస్టల్‌లో వార్డెన్ రవికుమార్‌లు జాతీయ జెండాను ఎగురవేశారు. డాక్టర్ పి. సంజీవరెడ్డి పీసీసీ ఉపాధ్యక్షులు వారి స్వగృహం వద్ద, ప్రభుత్వ ప్రైవేట్ కళాశాలల వద్ద ఆయా యాజమానులు గణతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. అధికారులు, నాయకులు తదిత రులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ భవనంలో..
నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్ భవనంలో మాల మాహనాడు నియోజకవర్గ ఇంచార్జి నారాయణ ర్యాకల్ ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్స వం జెండాను ఎగురవేశారు. న్యాయవాది జీవన్‌కుమార్, బీంసేన, ఏక్‌నాత్, సామేల్ రిటైర్డు టీచరు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

### అమీన్‌పూర్‌లో..
**అమీన్‌పూర్, జనవరి 26, ప్రభాతవార్త:**
74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని వివిధ కాలనీలలో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి పాల్గొని జాతీయ జెండాలను ఎగురవేశారు. మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొని జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మున్సిపల్ పరిధిలోని జిల్లా పరిషత్ హైస్కూల్,సుప్రజా హార్మోని కాలనీ, అయ్యప్ప హోమ్స్, ఇక్రిసెట్ కాలనీ, టిపిఆర్ కాలనీ, బృందావన్ కాలనీ, కెఎస్ఆర్ కాలనీలలో నిర్వహించిన జాతీయ జెండాను ఆవిష్కరించి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ పాండురంగారెడ్డి మాట్లాడుతూ రాజ్యాంగ స్పూర్తితో మున్సిపల్ పరిధిలో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, కమీషనర్ సుజాత, ఆయా వార్డుల కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

### మున్సిపాలిటి పరిధిలో..
**అమీన్‌పూర్, జనవరి 26, ప్రభాతవార్త:**
మున్సిపాలిటి పరిధిలోని బీరంగూడ, ఎన్ఆర్ఐ, శ్రీనివాస్‌నగర్ కాలనీ, అశోక్‌నగర్ ఆటో స్టాండ్, బీరంగూడ గుట్ట కమాన్, ట్రైలర్ కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి జాతీయ జెండాను సంగారెడ్డి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు, అమీన్‌పూర్ 15వ వార్డు కౌన్సిలర్ కాట సుధా శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు లావణ్య శశిధర్‌రెడ్డి, మున్నా, నాయకులు సుధాకర్, మహేష్, భిక్షపతి, అప్పారావు, సిద్ధు, మల్లేష్, ఈశ్వర్‌రెడ్డి, కృష్ణ, మనోహర్, ఎల్లయ్య, లక్ష్మికాంత్, రాములు, హనుమంత్ పాల్గొన్నారు.

### ఆత్మకూర్ నాగేష్ క్యాంప్ కార్యాలయంలో
**సదాశివపేట, జనవరి 26, ప్రభాతవార్త:**
గణతంత్ర దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి పట్టణంలో ఆత్మకూర్ నాగేష్ క్యాంప్ కార్యాలయంలో జెండాను ఆవిష్కరణ చేసిన బిఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకులు ఆత్మకూర్ నాగేష్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్, గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కృష్ణ, తిరుపతిరెడ్డి, నర్సిములు, దేవిసింగ్, బిసి సంఘం నాయకులు శ్రీశైలం, నరేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

### పేటలో ఘనంగా గణతంత్ర దినోత్సవం
**సదాశివపేట, జనవరి 26, ప్రభాతవార్త:**
74వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని గురువారం సదాశివపేట మున్సిపల్ పరిధిలోని వివిధ కార్యాలయాలపై జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద జాతిపిత మహాత్మాగాంధీ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి చైర్‌పర్సన్ జాతీయ జెండాలను ఎగురవేశారు. తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్, ఎంపిడివో కార్యాలయం, పట్టణ పోలీస్‌స్టేషన్ ముందు సిఐ, ఆర్టీసి డిపో, తదితర ప్రభుత్వ కార్యాలయాలపై అధికారులు, ఆయా పార్టీల కార్యాలయాలపై నాయకులు, వివిధ విద్యాసంస్థల ముందు జెండాను ఎగురవేసి ఆటలపోటీలలో విజయం సాధించిన విద్యార్థులకు హుమతులను అందజేసి గణతంత్ర దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.


మెటల్‌కుంటలో విజేతలకు బహుమతులు అందచేస్తున్న దృశ్యం


తహసీల్దార్ కార్యాలయం ముందు జండాను ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ విజయలక్ష్మి రాథోడ్ దృశ్యం


గణతంత్ర దినోత్సవ వేడుకలు జరుపుకుంటున్న దృశ్యం


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎంపీడీవో ముజఫరోద్దీన్

## సంగారెడ్డి జిల్లాలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి జిల్లాలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. జిల్లాలోని వివిధ మం డలాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను జాతీయ పతకాలను ఆవిష్కరించి ఘనంగా జరుపుకున్నారు. జిల్లా కేంద్రమైన సంగారెడ్డిలోని కలెక్టరేట్‌లో జరిగిన కార్యాక్రమంలో జిల్లా కలెక్టర్ శరత్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం చెపట్టిన సంక్షేమ అభివృద్ధి కార్యాక్రమంలో జిల్లాలో చెపట్టిన అమలు తీరును వివిధ శాఖల వారీగా వివరించారు. ఎస్పీ కార్యాలయంలో జరిగిన వేడుకల్లో అదనపు ఎస్పీ ఉషావిశ్వనాథ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. డిసిసిబి జరిగిన కార్యాల యంలో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు పట్నం మాణిక్యంలు పాల్గొన్నారు. జిల్లా గ్రంథాలయ కార్యాలయంలో గ్రంథాలయ చైర్మన్ నరహరిరెడ్డి జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. బిజెపి కార్యాలయంలో జరిగిన వేడుకల్లో బిజెపి జిల్లా పార్టీ అధ్యక్షులు ఎం నరేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పోలీసు గౌరవ వందాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగ ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తూ జిల్లాలో జరిగిన అభివృద్ధిని వివరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఆయా పాఠశాలల విద్యార్థుల ప్రదర్శనకు ముగ్దుడైన జిల్లా కలెక్టర్ నగదు పురస్కారాన్ని ప్రకటించారు. విధి నిర్వాహణలో ఉత్తమ ప్రతిభ కనబర్చిన అధికారులు, ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ ఎ శరత్ ప్రసంశాపత్రాలు అందజేశారు. కార్యాక్రమం అనంతరం కలెక్టర్ సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో మన ఊరు-మన బడి డెమోను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పిచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు రాజర్షి షా, వీరారెడ్డి, అనదపు ఎస్పీ ఉషావిశ్వనాథ్, జిల్లా కలెక్టర్ కుటుంబ సభ్యులు, జెడ్పివైస్ చైర్మన్ ప్రభాకర్, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, ఉద్యోగులు, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు పాల్గొన్నారు. అస్తబల్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యాక్రమంలో సంఘం సీనియర్ నాయకులు కొమ్ముల శ్రీనివాస్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బాల్‌రాజ్, గోపాల్, కిరణ్ కుమార్, అరుణ్ కుమార్, దుర్గాప్రసాద్, హనుమంత్‌రావ్, సాయికిరణ్, ప్రవీణ్ కుమార్, శ్రీకాంత్, అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

### సీనియర్ ఫోటో జర్నలిస్టుకు అవార్డు
**సంగారెడ్డి బ్యూరో, జనవరి 26, ప్రభాతవార్త:** సంగారెడ్డి పట్టణంలోని సీనియర్ ఫోటో జర్నలిస్టు తలారి మురళి ఫోటోగ్రపీలో చూపించిన ప్రతిభకు గాను జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ శరత్ అవార్డును అందజేశారు. గురువారం 74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్‌లోని జిల్లా కలెక్టర్ శరత్ ఫోటో జర్నలిస్టులకు అవార్డుతో పాటు ప్రశాంస పత్రాన్ని అందజేసి అభినందించారు. జెడ్పిచైర్‌పర్సన్ మంజుశ్రీజైపాల్‌రెడ్డి, అదనపు కలెక్టర్లు వీరారెడ్డి, రాజర్షి షా, జిల్లా అదనపు ఎస్పీ ఉషావిశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

### పారిశుద్ధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం
**సంగారెడ్డి మున్సిపాలిటీ, జనవరి 26, ప్రభాతవార్త:** జిల్లాలోని వివిధ గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులు ఉత్తమ అవార్డులకు ఎంపికైయ్యారు. గురువారం సంగారెడ్డిలో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఎంపికైన ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ అవార్డులను అందజేశారు.డిపిఓ సురేష్ మోహన్‌తో పాటు డిఎల్పీఓ సతీష్‌రెడ్డి, ఓవో దుర్గాప్రసాద్‌లు పాల్గొన్నారు.

### హత్నూర మండలంలో..
**హత్నూర, జనవరి 26, ప్రభాతవార్త:**
హత్నూర మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలతో పాటు వివిధ సంఘాల ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకొని జాతీయ పతకాన్ని ఆవిష్కరించారు. మండల కేంద్రమైన హత్నూరలో తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ పద్మావతి, ఎంపిడివో కార్యాలయంలో ఎంపీపీ నర్సింలు, పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ లక్ష్మారెడ్డి, గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వీరాస్వామి గౌడ్, అంబేద్కర్ గురుకుల కళాశాలలో ప్రిన్సిపల్ వివేకానందా, గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ సుధాకర్, కస్తుర్బ పాఠశాలలో ప్రిన్సిపల్ విజయలక్ష్మి తోపాటు వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో ఆయా శాఖల అధికారులు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. హత్నూర తాహసిల్దార్ కార్యాలయంలోని ఉద్యోగి జూనియర్ అసిస్టెంట్ శ్రీనాథ్‌కు జిల్లా ఉత్తమ అవార్డుకు ఎంపికయ్యారు. గురువారం సంగారెడ్డి కలెక్టరేట్ ఆవరణలో జరిగిన గణతంత్ర వేడుకల్లో కలెక్టర్ శరత్ ఉత్తమ ఉద్యోగి అవార్డును అందజేశారు. ఆయా పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. చందాపూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మండల ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు రాజేందర్ బహుమతులు అందజేశారు.

### పటాన్‌చెరులో..
**పటాన్‌చెరు, జనవరి 26, ప్రభాతవార్త:**
74వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గం పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ, తాహసిల్దార్, మండల ప్రజాపరిషత్, జిహెచ్ఎంసి, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాల వద్ద ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ఆవిష్కరణ కార్యక్రమాల్లో పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు. ఎమ్మెల్యేతోపాటు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### బొల్లారంలో...
74వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బొల్లారంలోని మున్సిపల్ కార్యాలయం, బీరప్ప బస్తి, వైఎస్ఆర్ కాలనీ, బాలాజీ నగర్, కెబిఆర్ కాలనీ, శ్రీరామ్‌నగర్, గాంధీనగర్, ఆటో స్టాండ్, మల్లన్న బస్తి, ఐడిఏ కాలనీ తదితర కాలనీల్లో ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చైర్ పర్సన్ కొలన్ రోజాబాల్‌రెడ్డి, ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజేంద్ర ప్రసాద్, మాజీ జెడ్పీటీసీ కొలన్‌బాల్‌రెడ్డి, కౌన్సిలర్ సుజాత మహేందర్‌రెడ్డి, కౌన్సిలర్ వేణుగోపాల్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, కౌన్సిలంర్ శ్రీకాంత్ యాదవ్, పుండరీకం, మాజీ ఎంపీటీసీ రత్నం, మాజీ వార్డు మెంబర్ పి రజిత, కో-ఆప్షన్ సభ్యులు రెహనా బేగం, యువ నాయకులు అబ్దుల్ బషీర్, మనోహర్, విఠల్ చారి, అబ్దుల్ నబీ, రాంబాబు, మహేందర్, అశోక్‌రెడ్డి, సంపత్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి, ఆక్స్‌ఫర్డ్ స్కూల్ టీచర్లు, ఆయా కాలనీల వాసులు పాల్గొన్నారు.